సూర్య 18వ వసంతంలోకి...
www.suryaa.com
ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం 14, ఫిబ్రవరి 2025 8 పేజీలు




## గ్రామపంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



2లో



# పాల్వంచలో మంత్రి పొంగులేటి పర్యటన

పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్వంచ పట్టణంలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా స్థానికంగా ఉన్న పెద్దమ్మతల్లి ఆలయాన్ని, శివాలయాన్ని సందర్శించారు. ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో సత్కరించారు. అదేవిధంగా స్థానిక ఫంక్షన్ హాల్లో జరిగిన బత్తుల అంజి సోదరుని కుమారుని వివాహానికి హాజరయ్యారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

2వ పేజీలో...



# లొంగుబాటు బాటలో మావోయిస్టులు

- వరుస ఘటనలతో మావోలకు మరో ఎదురు దెబ్బ
- జిల్లా ఎస్పీ ఎదుట లొంగిపోయిన 19 మంది మావోయిస్టులు

భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్)- గోదావరి పరివాహక ప్రాంత ఏజెన్సీపరిధిలో ఎప్పుడు ఏమి జరుగుతుందో అలజడి నెలకొంటుంది. సరిహద్దు సతీ-ష్గడ్ రాష్ట్రంలోని బీజాపూర్, సుక్మా, నారాయణపూర్, ఛత్తీస్ ఘడ్ జిల్లాలో కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ ప్రహార్ ప్రారంభిస్తుంది. ఆ రాష్టానికి సరిహద్దులో ఉన్న భద్రాద్రి తెలంగాణ పోలీసులు కూబింగు ఆపరేషన్స్ ముమ్మారం చేశారు. ఛత్తీస్ ఘడ్ నుంచి మావోయిస్టులు యాక్షన్ టీములు వస్తాయని సమాచారంతోనే తెలంగాణ పోలీసులు ఏజెన్సీ గోదావరి అటవీ ప్రాంతాలను జల్లడబడుతున్నారు.

2లో



# సత్తుపల్లి ఆర్టీసీ బస్ స్టాండ్‌లో చోరీ

మహిళా కండక్టర్ క్యాష్ బ్యాగ్ లోని నగదును చోరీ చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ : సత్తుపల్లి ఆర్టీసీలో దొంగలు చివరికి మహిళ బస్ కండక్టర్ నీ కూడా వదలకుండా క్యాష్ బ్యాగ్ చోరీ చేసిన ఘటన గురువారం ఉదయం సత్తుపల్లి బస్టాండ్ లో చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళితే మహిళా బస్ కండక్టర్ గా షబానా బేగం పనిచేస్తుంది ఎప్పటిలాగానే షబానా బేగం తన విధి నిర్వహణ లో భాగంగా సత్తుపల్లి నుంచి ఖమ్మం కు గురువారం ఉదయం 6 గంటలకు బయలుదేరి మరల రెండవ ట్రిప్ కు 12:30 సమయంలో తిరిగి ఖమ్మం వెళ్ళుటకు బయలుదేరిన బస్సు ప్లాట్ఫారం ఒకటిలో బస్సు పెట్టి టికెట్లు కొట్టడానికి బస్సు ఎక్కిచుండగా తన క్యాష్ బ్యాగ్ ను ఎవరో గుర్తు తెలియని వ్యక్తి దొంగిలించారని తెలియజేశారు. దొంగలించబడిన క్యాష్ బ్యాగ్ లో 2840 రూపాయలు ఉన్నాయని తెలిపినారు. దీనిపై పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

2లో

# ఆటోని ఢీ కొట్టిన ట్రాక్టర్

- ఒకరు మృతి.. ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలు
- భర్తను కోల్పోయిన మూడు నెలలకే కొడుకు దుర్మరణం
- మతిస్థిమితం లేని కుమారుడితో ఒంటరిగా మిగిలిన తల్లి
- 108 సిబ్బందికి ప్రశంసలు.






పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ : మూడు నెలల క్రితం భర్త గుండె పోటుతో మృతి చెందాడు. భర్త మరణం మరొక ముందే చేతికి అందించిన కొడుకు రోడ్డు ప్రమాదంలో కళ్ళ ముందు దుర్మరణం చెందాడు. ఓ పేద తల్లి రోదన ఆవేదన స్థానికులను కలచివేసింది. ఈ హృదయవిదాయక ఘటన పెనుబల్లి మండలంలో చోటుచేసుకుంది. పెనుబల్లి మండలంలో గురువారం ఉదయం రోడ్డు ప్రమాదం సంభవించింది. 13 మంది కూలీలతో వెళుతున్న ఆటోని ట్రాక్టర్ ఢీ కొట్టడంతో ఒక యువకుడు మృతి చెందాడు. ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి.



2లో




8లో

## రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పోలీసు శాఖ చర్యలు : పోలీస్ కమిషనర్

## జేఈఈ-1 మెయిన్స్ ఫలితాలలో వివి విద్యాలయం పూర్వపు విద్యార్థుల ప్రతిభ



5లో

సూర్య
www.suryaa.com
శుక్రవారం 14, ఫిబ్రవరి 2025

# గ్రామపంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** గ్రామపంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు.గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆనంద ఖని, కొత్తగూడెంలోని ఎడ్యుకేషనల్ ట్రైనింగ్ సెంటర్‌లలో గ్రామపంచాయతీ ఎన్నికల స్టేజ్ 1 రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల అధికారులందరూ శిక్షణా కార్యక్రమంలో అన్ని విషయాల పట్ల అవగాహన కల్పించుకొని, ఎటువంటి సందేహాలకు తావు లేకుండా పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించాలని సూచించారు. జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి మాట్లాడుతూ మండల స్థాయిలో పిఓ లకు ఏపీవోలకు త్వరలోనే శిక్షణను అందిస్తామని, మండల స్థాయి అధికారులు అందరూ సంబంధిత శిక్షణను పూర్తిస్థాయిలో విజయవంతం అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.జిల్లా పంచాయతీ ఎన్నికల ట్రైనింగ్ నోడల్ అధికారి నగిన సతీష్ కుమార్ మాట్లాడుతూ కొత్తగూడెం డివిజన్, భద్రాచలం డివిజన్‌లో ఉన్న 409 మంది రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు ఇక్కడ శిక్షణ జరుగుతుందని, డివిజన్ వారీగా ఏర్పాటు చేసిన వాట్సప్ గ్రూపులలో సంబంధిత ఆర్వోలు, ఏఆర్ఓ లు జాయిన్ అయి, గ్రూపులో వారికి వచ్చేటువంటి సందేహాలను నివృత్తి చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ లు సుధీర్ కుమార్, రమణ, విద్యాశాఖ కోఆర్డినేటర్లు ఎస్.కె. సైదులు, నాగరాజశేఖర్, మాస్టర్ ట్రైనీలు సాయి కృష్ణ, శ్రీనివాసరావు, చలపతి రాజు, దుర్గ శైలజ, స్వరూప్ కుమార్, బి.వి.ఎల్.కుమార్, ఆనంద్ కుమార్ స్వామి, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటోని ఢీ కొట్టిన ట్రాక్టర్

మొదటి పేజీ తరువాయి





స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పెనుబల్లి మండలం కందిమల్ల వారి బంజర గ్రామానికి చెందిన 13 మంది మొక్కజొన్న పిలకలు తొలగించేందుకు కూలికి ఉదయాన్నే పాత కరాయ గూడెం మీదుగా చంద్రుగొండ కు బయలుదేరారు. బయ్యన్నగూడెం గ్రామ పరిధిలోని నాయకులగూడెం గ్రామ సమీపంలో ఎదురుగా కంకర లోడుతో వస్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి బలంగా ఢీకొట్టింది. ఆటోలో ఉన్న కూలీలు రోడ్డుపై పడిపోయి ఆర్తనాదాలు చేశారు. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న తుమ్మలపల్లి మురళి (28), బత్తుల వెంకమ్మ, కంపా మారమ్మ లు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు 108 కి ఫోను చేయడంతో నిమిషాల వ్యవధిలోని స్థానికుల సహాయంతో పైలెట్ రాధాకృష్ణ, టెక్నీషియన్ రామకృష్ణ లు 108 వాహనంలో క్షతగాత్రులను పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమయంలో ఆటోలో 9 మంది మహిళా కూలీలు డ్రైవర్ తో కలిపి నలుగురు పురుషులు ప్రయాణిస్తున్నారు. తీవ్రంగా గాయపడిన తుమ్మలపల్లి మురళి ఆసుపత్రికి చేరుకున్న కొద్దిసేపటికే చికిత్స పొందుతూ మృతి చెందాడు. వైద్య సిబ్బంది సిపిఆర్ చేసి బ్రతికించేందుకు ప్రయత్నించిన ఫలితం లేకపోవడంతో మృతి వాత చెందాడు. మృతుడు తండ్రి మూడు నెలల క్రితం గుండెపోటుతో మరణించాడు. తండ్రి చనిపోవడంతో తల్లి విజయ కుమారిని, మతిస్థిమితం సరిగా లేని అన్న రామకృష్ణ లను కూలి పనులకు వెళుతూ పోషిస్తున్నాడు. భర్తను కోల్పోయిన మూడు నెలలకే తనకు, మతిస్థిమితం లేని పెద్ద కుమారుడు రామకృష్ణకు ఆసరాగా ఉంటాడనుకున్న చిన్న కొడుకు రోడ్డు ప్రమాదంలో కళ్ళ ఎదుటె మృత్యువు కబళించడంతో మృతుడు తల్లి గుండెలు పగిలేలా రోదించడం చూపురలను కలిసి వేసింది. ప్రమాద ఘటన తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ ఆసుపత్రికి చేరుకొని మృతి చెందిన తుమ్మలపల్లి మురళి మృతదేహాన్ని సందర్శించారు. క్షతగాత్రులను పరామర్శించి మెరుగైన వైద్య సహాయం అందించాలని వైద్యులకు సూచించారు. మృతుని కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

### 108 సిబ్బందికి ప్రశంసలు

పెనుబల్లి మండలానికి 108 వాహనం అందుబాటులోకి రావడంతో తకాలంలో వైద్య సేవలు అందడంతో చాలావరకు ప్రమాదాలలో ప్రాణాపాయం తప్పుతుంది. 108 నిమిషాల వ్యవధిలోని ప్రమాద స్థలానికి చేరుకుని ప్రమాదానికి గురైన వారికి తక్షణ సహాయ వైద్య సహాయం అందించడం పట్ల 108 సిబ్బంది పైలెట్ రాధాకృష్ణ, టెక్నీషియల్ రామకృష్ణ, డ్రైవర్ జీజ్జారపు రమేష్, ఇతర 108 సిబ్బందికి మండల ప్రజలు ప్రశంసిస్తున్నారు.

# పాల్వంచలో మంత్రి పొంగులేటి పర్యటన







మొదటి పేజీ తరువాయి

అనంతరం ఇటీవల వివాహం జరిగిన నవీన్ దంపతులను కేశవాపురంలోని వారి ఇంటి వద్ద ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా అందజేశారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన చీకటి కార్తీక్ గాంధీ భవన్ లో శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసేందుకు వెళ్తూ మంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారు.ఆయన టీం ఆధ్వర్యంలో మంత్రిని గజమాలతో ఘనంగా సత్కరించారు. డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. పలు ప్రైవేట్ కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో మంత్రి వెంట ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావ్, జారే ఆదినారాయణ తదితరులు ఉన్నారు.

# లొంగుబాటు బాటలో మావోయిస్టులు

మొదటి పేజీ తరువాయి

ఈ క్రమములో భద్రాద్రి కొత్తగూడెం, ఆసిఫాబాద్ జిల్లాల తో పాటు అనేక ప్రాంతాల్లోపోలీసులకు మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు జరిగిన సంఘటనలు మరెన్నో ఉన్నాయి.ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఏజెన్సీ అటవీ ప్రాంతాల సరిహద్దులలో నిఘా పెట్టి పోలీసు బలగాలతో చర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు.అంతేకాకుండా ఆదివాసి ప్రజలకు గుత్తి కోయ గ్రామాలలో ఫ్రెండ్లీ పోలీసుగా ఆదివాసి గిరిజన గ్రామాల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యముగా గిరిజనులకు చేరువై బట్టలు,నిత్యవసర సరుకులు, వారి పిల్లల చ దువులు, గ్రామాల అభివృద్ధితో పాటు రోడ్డు సౌకర్యాలు కల్పిస్తూ పోలీస్ ఫ్రెండ్లీగా గిరిజనులకు అండగా నిలుస్తున్నారు.

### జన జీవన స్రవంతిలో కలవండి.. మీ సంక్షేమము మా బాధ్యత జిల్లా ఎస్పీ రోహిత్ రాజు..

ఆయుధాలను అజ్ఞాతాన్ని వీడండి జనజీవన స్రవంతిలో కలవండి.మీ సంక్షేమము..మా బాధ్యతఅని,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మావోయిస్టులకు పిలుపునిచ్చారు. భద్రాచలం ఏఎస్పీ కార్యాలయం నందు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు.ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశము లో గురువారం లొంగిపోయిన మావోయిస్టు పార్టీకి చెందిన 19 మంది సభ్యులను ఎస్పీ మీడియా ముందు ఉంచారు. అనంతరము ఎస్పీ మాట్లాడుతూ, ఏజెన్సీఆదివాసి ప్రజల సంక్షేమ కోసం పోలీసు యంత్రాంగం అందిస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై పోలీసుల పట్ల నమ్మకం కలిగి కాంకేర్ జిల్లా, దంతేవాడ, సుక్మ, పామేడ్, వివిధ రాష్ట్రాల నుంచి వివిధ జిల్లాలకు చెందిన, మావోయిస్టు పార్టీలో వివిధ భాగాలలో పనిచేస్తున్న నిషేధిత మావోయిస్టు సభ్యులు 19 మంది, పోలీసుల ఎదుట లొంగిపోయారని తెలిపారు.ఇకనుండి కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతంగా జీవిస్తామని వారు తెలిపారని ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో జనవరి నెలలో చర్ల లో లొంగిపోయిన మావోయిస్టుల కుటుంభాల సభ్యులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన ద్వారా ప్రభుత్వం కల్పించే పథకాలతో మాయిస్టుల ఆయుధాలు వదిలి, అజ్ఞాత నుండి జన జీవన స్రవంతిలో కలిశారని తెలిపారు. అమాయకమైన గిరిజనుల ప్రాణాలతో ఆడుకుంటున్నారని, గిరిజనుల గ్రామాల అభివృద్ధి సంక్షేమము జరగకుండా మావోయిస్టులు అడ్డుకుంటున్నారని అమాయకులైన గిరిజనుల ప్రాణాలు తీస్తున్నారని అన్నారు.. మావోయిస్టుల మాటలకు ఎవరు కూడాఆకర్షితుల కావద్దని గిరిజన యువత బంగారు లాంటి భవిష్యత్తును పాడు చేసుకోవద్దని, తెలంగాణ ప్రభుత్వ అన్ని విధాలుగా గన్ను విడిచి, అడవి వదలి జన జీవన స్రవంతిలో కలిస్తే ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలిపారు.. ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందితే మావోయిస్టులకు మనుగడ ఉండదని, అమాయకపు ఆదివాసీలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు.గిరిజనులను ప్రాణాలను తీస్తున్నారని ఆయన గుర్తు చేశారు.మావోయిస్టు పార్టీలతో యువత సంబంధం పెట్టుకోవద్దని ఎవరైనా అటువంటి వారు ఉంటే దగ్గర్లో పోలీస్ స్టేషన్లో,జిల్లా ఉన్నతాధికారులు,జిల్లా పోలీస్‌ల ఎదుట లొంగిపోవచ్చని తెలిపారు.అటువంటి వారికి ప్రభుత్వం వైపు నుండి అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను అందించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం మీ భవిష్యత్తు కోసం కృషి చేస్తుందని భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మీడియా ముందు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓఎస్డి పరితోస్ పంక జ్,భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్, 81 బి ఎన్, 141 బి.ఎన్, సిఆర్‌పిఎఫ్ పోలీస్ అధికారులు, పట్టణ సీఐ బరక పాటి రమేష్, పట్టణ ఎస్సైలు పోలీసు లు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై గౌరవంలేని పాలకుల చేతిలో దేశం మగ్గుతోంది

### ప్రతిపక్ష పాలిత ప్రభుత్వాలను కూల్చేసే పనిలో కేంద్ర బీజేపి

### ప్రజలకు ఏ కష్టమొచ్చినా గుర్తొచ్చేది ఎర్ర జెండానే

### సమ సమాజ స్థాపన-సోసిలిస్టు రాజ్యమే సీపీఐ లక్ష్యం

### స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కునేందుకు సిపిఐ సిద్ధం

### సీపీఐ శత వసంతోత్సవాలు పార్టీ

### ప్రజా సంఘాల నిర్మాణంకోసం నాంది కావాలి

### సీపీఐ రాష్ట్ర కార్యదర్శి,ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు






**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) –** రాజ్యాంగంపై, ప్రజాస్వామ్యంపై గౌరవంలేని పాలకుల చేతిలో దేశం మగ్గుతోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం పట్టణ పరిధిలోని వాసవి బాంకెట్ హాల్ లో సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి సభ్యులు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ ప్రతిపక్ష పాలిత ప్రభుత్వాలను కూల్చేసే పనిలో కేంద్ర బీజేపి ప్రభుత్వం ఉందని, అధికారం కోసం బిజెపి ఎంతకైనా తెగిస్తున్నారుని, అందులో భాగంగానే అక్రమ కేసులు పెట్టీ సీబీఐ, ఈ డి ద్వారా దాడులు జరుపుతూ ప్రతి పక్షాలను భయపెడుతున్నారుని విమర్శించారు. మావోయిస్టులను మార్చ్ వరకు లేకుండా చేస్తాం అని అమిత్ షా ప్రకటన వెనక ఆంతర్యం ఏంటి అని, ప్రశ్నించే గొంతుకులను నలిపివేయటమే బిజెపి ఎజెండాగా పెట్టుకుందని విమర్శించారు. పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, ప్రజలకు ఏ కష్టమొచ్చినా గుర్తొచ్చేది ఎర్ర జెండానేని అన్నారు. సమ సమాజ స్థాపన–సోసిలిస్టు రాజ్య సాధనే కమ్యూనిస్టుల లక్ష్యం అని, అందుకోసం ఎటువంటి త్యాగాలకైనా వెనకాల పోమని స్పష్టం చేశారు. స్థానిక సంస్థలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కునేందుకు సిపిఐ సిద్ధంగా ఉందని, పొత్తులు సర్దుబాట్లు ఎన్నికల వచ్చినప్పుడు నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, సర్ రెడ్డి పుల్లారెడ్డి, ఎస్ డి సలీం, కే సారయ్య, కల్లూరి వెంకటేశ్వరరావు, కమటం వెంకటేశ్వర్లు, మున్నా లక్ష్మి కుమారి, నారాటి ప్రసాద్, సలిగంటి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, దేవరకొండ శంకర్, పట్టణ మండల కార్యదర్శులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, వాసిరెడ్డి మురళి, భూక్య దస్రు, బంధం నాగయ్య, గుగులోత్ రామ్ చందర్, డి సుధాకర్, జి రామకృష్ణ, సతీష్, బుర్ర కేశవరావు, నారాయణ, ఎండి యూసుఫ్, ధర్మ, గోగ్గిల కృష్ణ, జిల్లా సమితి సభ్యులు, ప్రజాసంఘాల జిల్లా బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఆంగ్ల భాష అవసరం

## ఘనంగా సరోజినీ నాయుడు జయంతి వేడుకలు



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)-** శాస్త్ర సాంకేతిక రంగంతో పాటు అన్ని రంగాల్లో జయించాలంటే గ్లోబల్ లాంగ్వేజ్ ఆంగ్ల భాష అవసరమని ఎల్తా జిల్లా అధ్యక్షులు షేక్ దస్తగిరి పేర్కొన్నారు. మండల పరిధిలోని రాజాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం సరోజినీ నాయుడు జయంతిని పురస్కరించుకొని ఆంగ్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎల్తా అధ్యక్షులు పాల్గొని విద్యార్థులకు ఆంగ్లభాష ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు, శాస్త్ర సాంకేతిక పరిశోధనలో ఆంగ్ల భాష నైపుణ్యం ఎంతో అవసరమని, ప్రతి వ్యక్తికి ఆక్సిజన్ ఎంత అవసరమో ఆంగ్లభాష అంత అవసరమన్నారు. అనంతరం సరోజినీ నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సరోజినీ నాయుడు జీవిత చరిత్ర ఆమె ఆదర్శాలు విద్యార్థులకు వివరించి, నైటింగేల్ ఆఫ్ ఇండియా గా భారత దేశ కీర్తి ప్రతిష్టలను నాలుగు దిశలకు వ్యాపింప చేసిన మహనీయ వ్యక్తి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంగ్లీష్ టీచర్స్ అసోసియేషన్ తరపున ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బలోపేతం చేయుటకు ఆంగ్ల ఉపాధ్యాయులకు కెపాసిటీ బిల్డింగ్ , విద్యార్థులకు ఆంగ్ల నైపుణ్యాల పెంపొందించడానికి ఐ ఎఫ్ పి బి ప్యానెల్ బోర్డుతో క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్తా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మీరా హుస్సేన్, అకాడమిక్ సెల్ కో కన్వీనర్ జై రవికుమార్ పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం బి నాగరాజు, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, బాలు, భాస్కర్, కెవిఆర్, వరప్రసాద్, విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు.

## ఈనెల 16న టియుసిఐ జిల్లా మహాసభ

### విస్తృత ప్రచారం నిర్వహించిన టియుసిఐ





**ఇల్లందు టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్)-** ఈనెల 16న టియుసిఐ జిల్లా మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఉర్దూ గర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించనున్న జిల్లా మహాసభకు అసంఘటిత కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఇల్లందు ఏరియా అధ్యక్ష కార్యదర్శులు పాయం వెంకన్న, మల్లెల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. గురువారం సింగరేణి, జిసిసి, కార్మికుల మాస్టర్ అడ్డాల వద్ద జిల్లా మహాసభ విజయ వంతానికై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలీలకు పిఎఫ్, ఈసిఐ సౌకర్యం కల్పించాలని, సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాల సవరణను చేసి నాలుగు లేబర్ కోడ్స్ కు రూల్స్ పార్లమెంట్లో ఆమోదం పొందబోతోందని ఆమోదం పొందితే, 8గంటల పని విధానం ఉండదనీ,సమ్మె హక్కు ఉండదన్నారు. మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికుల సంక్షేమంపై దృష్టి ఉంచి సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. వెంటనే జీతాల సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవలన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో పిఎస్‌సిడబ్ల్యూయు ఇల్లందు బ్రాంచ్ కార్యదర్శి కొత్తపల్లి రఘు,టియుసిఐ ఇల్లందు ఏరియా నాయకులు, బోళ్ల సీతారాములు ,బొల్లి రవి, గట్టు ఎలేందర్, మోటం,సంపత్ సందీప్ వారా శ్యామ్, పవన్ కళ్యాణ్, శ్రీను పాల్గొన్నారు.

## ఇల్లందు ఆశ్రమ పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీ

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి





**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** ఇల్లందు మండల పరిధిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలను,గిరిజన వసతి గృహాలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి భానుమతి గురువారం నాడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థి, విద్యార్థులకు మెనూ ప్రకారం సదుపాయాలు సక్రమంగా అందుతున్నాయో లేవో అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు పాఠశాలలోని, శౌచాలయాలు, వంటశాలలను పరిశీలించారు. పరిశుభ్రత పాటించాలని యజమాన్యానికి వారికి తగు సూచనలు చేశారు. విద్యార్థినీ, విద్యార్థులు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ తనిఖీల్లో భాగంగా ఇల్లందు సబ్ జైల్ సందర్శించి పలు రికార్డులు పరిశీలించి, ఖైదీలకు మెనూ ప్రకారం సదుపాయాలు అందుతున్నాయి లేవో అడిగి తెలుసుకున్నారు, ఆర్థిక స్తోమత లేని ఖైదీలకు ఫ్రీ లీగల్ ఎయిడ్ క్లినిక్ న్యాయవాది నియమిస్తామని తెలిపారు. తనిఖీల అనంతరం ఇల్లెందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టును సందర్శించారు. వారికి ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బార్ అధ్యక్షుడు పాటు కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి, బార్ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. అంతేకాకుండా నియోజకవర్గ ఎస్ హెచ్ ఓ లతో జరిపిన సమావేశంలో మార్చ్ 8వ తేదీన జరగబోయే లోక్ అదాలత్లో కేసులు రాజీ పడే విధంగా కృషి చేయాలని, లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి, న్యాయవాది నిరంజన్ రావు ,బార్ అధ్యక్షుడు బి.రవికుమార్ నాయక్, ప్రధాన కార్యదర్శి కే ఉమామహేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాదులు పి. బాలకృష్ణ టి. ప్రభాకర్, పి జయప్రకాష్, పి. అనిల్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా 40 పోలింగ్ బూతులు ఏర్పాటు : ఎంపీడీవో అశోక్



చంద్రుగొండ, సూర్య (మేజర్‌న్యూస్)-చంద్రుగొండ మండల వ్యాపంగా 40 పోలింగ్ బూతులను ఏర్పాటు చేస్తున్నట్లు మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి ఎంపీడీవో బయ్యారపు అశోక్ తెలిపారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎన్నికలకు సంబంధించిన డ్రాఫ్ పోలింగ్ స్టేషన్స్ పై అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ చంద్రుగొండ మండల వ్యాప్తంగా 8 ఎంపీటీసీలు, ఒక జెడ్పిటిసి కి సంబంధించి 40 పోలింగ్ బూత్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే సమ స్య ఆత్మక ప్రాంతాన్ని గుర్తించి అక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా ముందస్తు చర్యలు కూడా చేపట్టడం జరుగుతుం దన్నారు. మండల వ్యాప్తంగా 23, 893 మంది ఓటర్లు ఉన్నారని, అందులో పురుషులు 11,664 కాగా మహిళలు 12,228 మంది ఉండగా, అథర్ ఒకళ్ళు ఉన్నారన్నారు. అలాగే ఎప్పటిలాగానే ఎంపీటీసీ, జడ్పిటిసి, ఎన్నికలు బ్యాలెట్ పద్ధతినే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి మహమ్మద్ ఖాన్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివ్వాస్, బిజెపి, టిడిపి, కాంగ్రెస్, సిపిఎం, పార్టీలకు చెందిన నాయకులు వారాధి సత్యనారాయణ, పెద్దిని వేణు, కీసరి కిరణ్ రెడ్డి, మర్కాల రవీందర్ రెడ్డి, కోడుమూరు సత్యనారాయణ, రాంపండు, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు జడ్పిటిసి రిటర్నింగ్ ఆఫీసర్‌గా డాక్టర్ విజయ నియామకం



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణపురంలో వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ గా పని చేస్తున్న డాక్టర్ విజయ ను మండల ఆఫీసు స్పెషల్ ఆఫీసర్‌గా నియమించారు. ఈ క్రమంలో జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి రిటర్నింగ్ అధికారుల అలాట్మెంట్ ఉత్తర్వులు వెలువడగా ఆ ఉత్తర్వుల్లో మంగళవారం ఇల్లందు జడ్పిటిసి రిటర్నింగ్ ఆఫీసర్ గా డాక్టర్ విజయ నియమింపబడ్డారు.

## ఇసుక రీచ్‌లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





**చర్ల,సూర్య(మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని చింతకుంట, మొగళ్లపల్లి ఇసుక రీచ్ లను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇసుక రీచ్ లలో స్టాక్ రిజిస్టర్, స్టాక్ పాయింట్ ను పరిశీలించారు. ఇసుక రీచ్ లో లోడింగ్ చేస్తున్న ట్రాక్టర్,లారీల లోడింగ్ వివరాలను అక్కడ పని చేస్తున్న వారిని అడిగి తెలుసుకున్నారు. ఇసుక రీచ్ లో రోజువారీ ఎన్ని లారీలు లోడింగ్ అవుతున్నాయి అని గ్రూప్ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఇసుక రిచ్ లో ఉన్న ఇసుక నిల్వలను పరిశీలించారు. సొసైటీ సభ్యుల పని వేళలు, వే బిల్లుల తనిఖీ సంబంధించిన పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనుమతుల్లేకుండా ఇక ఇసుక ఎవరైనా తీసుకువెళ్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతుల్లేకుండా ఇసుక తీసుకువెళ్లకూడదన్నారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట చర్ల తాసిల్దార్ ఎం శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల పై రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

### తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం అధ్యక్షులు జోరీగల శ్రీనివాస్



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం అధ్యక్షులు జోరీగల శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ లకు రిజర్వేషన్ లు 42 శాతం ఇవ్వడానికి చట్టబద్ధత కల్పిస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడాన్ని ముక్తకంఠంతో ఏకాభిప్రాయాన్ని తెలియజేస్తున్నామని అన్నారు. తెలంగాన మేదరి మహేంద్ర సంఘం కుల గణన సర్వేలో పాల్గొనని వారికి ఈనెల 16 నుండి 28 వరకు మరో అవకాశం ఇచ్చినందున అందరూ వారి సమాచారం ఇవ్వాలని కోరుతున్నాం. మార్చిలో జరగబోయే అసెంబ్లీ సమావేశంలో 42 శాతం ఇవ్వాలని తీర్మానం పెడతామని, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులను ఢిల్లీ తీసుకు వెళ్లి కేంద్రంపై ఒత్తిడి తీసుకు వస్తామని చెప్పిన మాటలు నిలబెట్టుకోవాలని కోరుతున్నామని, బీసీలకు విద్యా ఉద్యోగాలలో కల్పించిన విధంగా స్థానిక సంస్థలలో కూడా ఏబిసిడి వర్గీకరణ చేయాలని కోరుతున్నామని, బీసీ సర్వే సంపూర్ణంగా పూర్తి అయిన తర్వాత కులాల వారీగా పూర్తి వివరాలు మరియు ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితి పై సమగ్ర సమాచారం రాష్ట్ర ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

## బోడులో మినీ సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభం



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండలంలోని బోడు గ్రామంలో మహా వైభవం గా మినీ సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభమైంది. ఆదివాసీ పూజా క్రతువులు, వడ్డెలు, కత్తి రాము, ఇర్ప రామలక్ష్మి, పెనక భాస్కర్, గణిక సంధ్యన, పూజారులతో ఆదివాసి గిరిజన ఆచార సంప్రదాయాల ప్రకారం..పుట్ట మన్ను డప్పు మేళాలతో గద్దెల వద్దకు చేర్చి బుధవారం పూజలు నిర్వహించారు. సాయంత్రం సారలమ్మ తల్లిని మేళాల చప్పుడులతో గద్దెపైకి చేరుకుంది. గురువారం తెల్లవారుజామున సమ్మక్క గద్దెపైకి తీసుకొచ్చి పూజలు చేశారు. అనంతరం మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు తీసుకొని అన్నదానం కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రెండు రోజుల పాటు వన దేవతల దర్శనం అనంతరం.. శనివారం తల్లుల వన ప్రవేశం జరగనుందని నిర్వాహకులు తెలిపారు. జాతర కోసం టేకులపల్లి మండలం బోడు గ్రామంలోని సమ్మక్క సారలమ్మ జాతరకు గ్రామ పెద్దలు, దొర, పటేల్, యువకులు, పిల్లలు, భక్తులు, పూజార్లు, పాల్గొన్నారు. పరిసర గ్రామాలైన పాతలగడ్డ, మురుట్ల, రామచంద్ర పేట, కొప్పురాయి, ఒడ్డుగూడెం, లక్యతండా, ఎర్రాయి గూడెం తదితర గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో చెక్ పోస్ట్‌ల ఏర్పాటు

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



కొత్తగూడెం కలెక్టరేట్ , సూర్య(మేజర్ న్యూస్)– అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో మూడు చెక్ పోస్ట్ ల ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు తెలిపారు. ఇతర రాష్ట్రాలలో హైలీ పాథోజెనిక్ ఏవియన్ ఇన్ఫ్లుయెంజా కేసులు నమోదవుతున్న నేపథ్యంలో దానిని వ్యాప్తిని నిరోధించేందుకు, ముందస్తు చర్యల్లో భాగంగా మన జిల్లాకు ఆంధ్రప్రదేశ్, చత్తీస్గఢ్ రాష్ట్రాల నుండి కోళ్ల దిగుమతి అరికట్టేందుకు అశ్వరావుపేట, దమ్మపేట మండలం అల్లిపల్లి, చర్ల మండలం తేగడ వద్ద పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అంతర్‌రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద ముమ్మర తనిఖీలు చేసి కోళ్లు, గుడ్ల వాహనాలు వస్తుంటే వెంటనే తిరిగి వెనక్కి పంపిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పౌల్ట్రీ ఫామ్ లను నిరంతరం పర్యవేక్షించడానికి ఆర్ ఆర్ టి ( రాపిడ్ రెస్పాన్స్ టీం )బృందాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ బృందాలలో ఒక డాక్టర్, పారవేట్, హెల్పర్ వీరు ప్రతి గ్రామంలోని పౌల్ట్రీ ఫామ్ లను నిరంతరం పర్యవేక్షిస్తుంటారని తెలిపారు. జిల్లాలోని అన్ని పౌల్ట్రీ ఫామ్ నిర్వాహకులకు వైరస్ రాకుండా తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై తగు సూచనలు ఇప్పటికే చేసి ఉన్నామని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా కోళ్లకు ఏదైనా సమస్య ఉంటే పశుసంవర్ధక శాఖ అధికారులు లేదా డాక్టర్ కు వెంటనే తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు.

## పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో శ్రీనివాస పెట్రోల్ బంకును అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ గురువారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటువైపు నుండి దూర ప్రాంతాలకు వెళ్లే వాహనదారులకు ఈ గ్రామంలో ఉన్న పెట్రోల్ బంక్ ఉపయోగకరంగా ఉంటుందని గతంలో కొన్నాళ్లు బంకు నిర్వహణ సాగినప్పటికీ కొన్ని అనివార్య కారణాల వలన బంకును మూసి వేయడం జరిగిందని మరలా నూతనంగా ఏర్పాటు చేసి ఈ ప్రాంతం పెట్రోల్ వినియోగదారులకు అందుబాటులోకి తీసుకొచ్చిన బంకు యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సోయం ప్రసాద్, గిరిజన సహకార సంస్థల అధ్యక్షులు మడకం రాజేష్, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మినీ మేడారం జాతరలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కొడకండ్ల



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)– మండల పరిధిలోని బెండలపాడు గ్రామ శివారు అటవీ ప్రాంతంలో ఉన్న గిరిజనుల ఆరాధ్య దేవతలైన సమ్మక్క సారలమ్మ జాతరలో గురువారం జిల్లా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి కొడకండ్ల వెంకటరెడ్డి పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దయ ప్రజలందరిపై ఉండాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండేలా కరుణాకటాక్షం చూపించాలని వేడుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులతో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పూసం వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ ఈసం రాములు, గుంపెన వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ కారం వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ నిర్వాహకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## టేకులపల్లిలో మిర్చి కొనుగోలు జీపు ప్రచారం




టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – ఈ నెల 17వ తేదీ నుండి మండల కేంద్రమైన టేకులపల్లి సబ్ మార్కెట్ యార్డులో మిర్చి కొనుగోలు ప్రారంభిస్తున్నట్లు ఇల్లందు మార్కెట్ యార్డు సిబ్బంది గురువారం జీపు ప్రచారం ద్వారా రైతులకు తెలియజేసారు. మండల పరిధిలోని రైతులు మిర్చి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ యార్డ్ సిబ్బంది. ఈ నరేష్ కుమార్, రంజిత్, వై. మధు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాలలో ఐటీడీఏ ద్వారా జరుగుతున్న పనులు పూర్తి చేయాలి

**ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్**



భద్రాచలం ఐటిడిఏ , సూర్య (మేజర్ న్యూస్) – గిరిజన గ్రామాలలో ఐటీడీఏ ఇంజనీరింగ్ విభాగం ద్వారా జరుగుతున్న పనులు సంబంధిత ఇంజనీరింగ్ డీఈలు ఏఈలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సంబంధిత డీఈలు ఏఈలకు సూచించారు. గురువారం తన ఛాంబర్ లో ఇల్లందు సబ్ డివిజన్ ఇంజనీరింగ్ విభాగము డి ఈ ఏ ఈ లతో డివిజన్లో జరుగుతున్న పనుల పురోగతిపై ఆయన మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు సంబంధించిన పనులు పెండింగ్లో లేకుండా ముఖ్యంగా కిచెన్ షెడ్ డైనింగ్ హాల్ తప్పనిసరిగా నిర్మాణం పూర్తి కావాలని, అలాగే అడిషనల్ క్లాస్ రూములు, పాఠశాలల కాంపౌండ్ వాల్ పనులు పూర్తిస్థాయిలో జరగాలని, వైరాలో గిరిజన భవనం, పాఠశాల డార్మెటరీ నిర్మాణానికి సంబంధించిన పనులు ఈనెల 20వ తేదీ నాటికి పూర్తయ్యే విధంగా చూడాలని, పనుల పట్ల నిర్లక్ష్యం వహించే కాంట్రాక్టర్ల చుట్టూ తిరగకుండా వేరే కాంట్రాక్టర్లకు పనులు అప్పగించి పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. గుండాల మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేసే సిబ్బంది నివాసగృహాల పనులు పూర్తయ్యేలా చూడాలని, గిరిజన గ్రామాలలో జరుగుతున్న రోడ్డు పనులు, గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం పనులు మార్చి 31 నాటికి పూర్తి కావాలని అన్నారు. పనులు పూర్తయిన వెంటనే దానికి సంబంధించిన ఎంబీఏ రికార్డు వెంటనే కార్యాలయానికి అందజేయాలని, పురోగతిలో ఉన్న పనులు అన్ని పూర్తయ్యే విధంగా చూడాలని అన్నారు. ఆశ్రమ పాఠశాలలు, అంగనవాడి సెంటర్ల మైనర్ రిపేర్లు ఏమైనా ఉంటే దానికి సంబంధించిన ప్రతిపాదనలు తయారు చేసి పనులు ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, డి ఈ రాజు, ఏ ఈ లు శ్రీకాంత్, హిమజ, విజయ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ నివారణకు ముందస్తు ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలి

**పిల్లలకు వ్యాధి నిరోధక టీకాల లక్ష్యం 100శాతం పూర్తి చేయాలి**

**ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చూడాలి**

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**






కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)– రాబోయే వేసవి కాలం దృష్ట్యా ప్రజలు వడదెబ్బబారిన పడకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు వైద్య ఆరోగ్య శాఖ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష వి పాటిల్ సూచించారు. గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ అధ్యక్షతన జిల్లా లోని అన్ని ఆరోగ్యకేంద్రాలలోని వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యాధికారులు, సిబ్బంది తమ తమ పరిధిలోని ఆసుపత్రులకు, పి.హెచ్.సి లకు సకాలంలో విధులకు హాజరు కావాలని సూచించారు. పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేపించే కార్యక్రమాన్ని 100 శాతం పూర్తి చేయాలని, రాబోయే వేసవి కాలంలో వచ్చే వడదెబ్బబారిన పడిన వారికి తక్షణ చికిత్సలో భాగంగా అన్ని రకాల మందులు, ఓ.ఆర్.ఎస్ అందుబాటులో ఉంచాలని సూచించారు. గర్భిణీనులను 12 వారాల లోపు ఎం.సి. హెచ్ పోర్టల్‌లో నమోదు చేయాలనీ, ఏదైనా ప్రమాదకరమైన వ్యాధులు ఉంటె గుర్తించి సకాలంలో పై స్థాయి ఆరోగ్య కేంద్రాన్ని పంపించి వైద్యం అందించాలని, మాతృ మరణాలను నియంత్రించాలి, ప్రతి ఒక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రం క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ కింద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు . ప్రభుత్వ ఆసుపత్రిలోనే సాధారణ ప్రోత్సవాలు జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు గాను అవసరమైన యంత్ర పరికరాలు, సామాగ్రి ,సిబ్బంది కి సంబంధించి పూర్తి నివేదికలు రేపు సాయంత్రం లోగా అందించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. భాస్కర్ నాయక్, డిప్యూటీ డిఎం.హెచ్.ఓ డాక్టర్ సుకృత, సిహెచ్. ఐ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బాలాజీ. ఎం.హెచ్. ఎన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆర్పి చైతన్య ,ఎన్.సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మధువరున్, మలేరియా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ స్పందన, డిప్యూటీ డెమో ఎం.డి .ఫైజ్ మొహి ఉద్దీన్ పాల్గొన్నారు.

## పార్టీ కోసం కష్టపడ్డ వారందరికీ ప్రాధాన్యత దక్కుతుంది

**అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ**

**పోకలగూడెం గ్రామ శాఖను శాలువాతో సన్మానించిన శాసనసభ్యులు**



చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)– కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ ప్రాధాన్యత తప్పకుండా దక్కుతుందని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. గురువారం దమ్మపేట మండలం గండుగులపల్లి లోని శాసనసభ్యులు నివాసంలో పోకలగూడెంలో నూతనంగా ఎన్నికైన గ్రామశాఖ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారందరికీ శాసనసభ్యులు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావటం కోసం కష్టపడ్డ ప్రతి ఒక్క కార్యకర్తను పార్టీ ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటుందన్నారు. అలాగే తగిన సమయంలో ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత తప్పకుండా వస్తుందన్నారు ఇదే స్ఫూర్తితో వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కూడా పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోకలగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు యాసం కాశీ విశ్వనాథ్, ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ శంకర్, ఉపాధ్యక్షులు గుగులోతు చందర్, కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్, బిచ్చు, బుక్య హరియా, కోడెం గోపాలరావు, నరసింహారావు, సాంబారు సురేష్, గౌరవ సలహాదారులు గుగులోత్ బాబు, యాసం నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ గుగులోతు బాబు, గాదె రామకృష్ణ, తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన : ఎమ్మెల్యే



టేకులపల్లి,సూర్య(మేజర్ న్యూస్)– మండలపరిధిలోని లచ్చా తండా గ్రామానికి చెందిన గుగులోత్ సక్రియ అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య మృతదేహానికి నివాళులర్పించి, మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ నాయకులు కోరం సురేందర్, రెడ్యానాయక్, మూడు సంజయ్, సాములు, బానోతు రవి, తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ-1 మెయిన్స్ ఫలితాలలో వివి విద్యాలయం పూర్వపు విద్యార్థుల ప్రతిభ

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**




2025 జేఈఈ-1 మెయిన్స్ ఫలితాల లో సత్తా చాటిన వి వి విద్యాలయం పూర్వపు విద్యార్థులు. పదవ తరగతి వరకు వివి విద్యాలయం స్కూల్లో చదివిన విద్యార్థులు అట్టునూరి లక్ష్మీ నాగ వెంకటేశ్వర రెడ్డి -99.72 %, హసవత్ జశ్వంత్ రామ్, -99.52, కుర్సం గిరిధర్ -98.66% కడలి సత్యసాయి -96 %, గొర్ల నాగ సాయి వర్షిత్ రెడ్డి -94.37%, మిరియాల నిరీక్ గుప్తా -94% ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ ఒగ్గు భగవాన్ రెడ్డి , ప్రిన్సిపల్ వంశీకృష్ణ , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు వారి తల్లిదండ్రులు విద్యార్థుల విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు పెడితే కఠిన చర్యలు

### -వైరా ఏసిపి ఎంఏ రెహమాన్

**వైరాసూర్యమేజర్ న్యూస్ః**


వైరా ఏసీపీ యం. ఏ. రెహమాన్

సామాజిక మాధ్యమాల ద్వారా ఉద్దేశ పూరిత వ్యాఖ్యలు రెచ్చగొట్టే, పోస్టులు, ఇతరుల మనో భావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టప మైన కఠిన చర్యలు తీసుకుంటామని వైరా ఏసిపి ఎంఏ రెహమాన్ తెలిపారు. వైరా ఏసిపి కార్యాలయంలో గురు వారం ఆయన విలేక రులతో మాట్లాడారు. రాజకీయ, కుల, మత, ప్రాంతీయ వివా దాలకు తావు ఇచ్చేలా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఏదైనా పోస్టు,వీడియోలు, ఫోటోలు ,సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. వాట్సప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, వంటి సామాజిక మాధ్యమాల్లో ఇతరులకు హాని కలిగించే విధంగా ఏదైనా వర్గాన్ని కించపరిచేలా తెలియని సమాచారాన్ని పోస్ట్ చేయడం, షేర్ చేయడం నేరంగా పరిగణించబడుతుందన్నారు.

ఒక గ్రూపులో ఇలాంటి పోస్టులు షేర్ అయితే ఆ గ్రూపు అడ్మిన్ కూడా బాధ్యుడిగా పరిగణించబడతారని తెలిపారు. ఇలాంటి చర్యలు అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటుచేసి నిరంతరం పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. అనుచిత పోస్టులను ఫార్వర్డ్ చేసిన వారి పైన కేసులు నమోదు చేయ బడతాయని పేర్కొన్నారు. కావున సామాజిక మాధ్యమాలను సమాజ ానికి మంచిని చేకూర్చే విధంగా మాత్రమే ఉపయోగించుకోవాలని నిబంధనలను అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తప్పవని సూచించారు.

## నేలకొండపల్లి మండలంలో మంత్రి పొంగులేటి పర్యటన

**నేలకొండపల్లి :సూర్య మేజర్ న్యూస్...**




తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేలకొండపల్లి మండలంలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా నేలకొండపల్లి మండల కేంద్రంలో ఓ టీ షాప్ ని ప్రారంభించారు. పాలడుగు పూర్ణచందర్ రావు ఇటీవల చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. భైరవునిపల్లిలో గొల్ల శ్రీను భార్య చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా చెన్నారంలో చింతనిప్పు సైదులు కుమారుని వివాహం ఇటీవల కాగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు.

## గంగదేవి పాడులో.... సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు

### - నియోజకవర్గ స్థాయిలో భారీ ఏర్పాట్లు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

గిరిజన బంజరాల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ 286జయంతి ఉత్సవాలు నియోజకవర్గ స్థాయిలో ఘనంగా నిర్వహించేందుకు భానోతు జగన్ ఆధ్వర్యంలో గంగదేవి పాడు గ్రామంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. సేవాలాల్ జయంతి ఉత్సవాలు పెనుబల్లీ మండలం గంగాదేవిపాడు గ్రామంలో నిర్వహించాలని సేవాలాల్ ఉత్సవ నిర్వహణ కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఈ నెల 15వ తేదీన ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుందని కమిటీ నిర్ణయించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా దయానంద్ రాగమయి హాజరుకానున్నారని తెలిపారు. ప్రభుత్వం



అధికారికంగా నిర్వహించడంతో ఐదు మండలాల స్థాయి అధికారులను ప్రజాప్రతినిధులను ఆహ్వానించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి గిరిజనులు, మహిళలు ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గంగాదేవిపాడు గ్రామంలో పెనుబల్లీ మండల స్థాయి నాయకులు గిరిజన పెద్దలు సమావేశం నిర్వహించి కమిటీ ని నియమి ంచారు. ఈ సమావేశం లో గిరిజన నాయకులు మాలోత్ రాధాకృష్ణ. సబ్ రిజిస్టార్ జగన్, బానోత్ ఛత్రియ, భూక్యా ప్రసాద్, వంగ నిరంజన్, బానోత్ నాగేశ్వరావు, మంజా నాయక్, ధరవత్ శ్రీనివాస్, బానోత్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు, దివ్యాంగులకు, అల్పాహారం అందజేత

**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**




వైరా నియోజకవర్గ కేంద్రంలో ఐసి డిఎస్ ఏలెమ్ కో సంస్థ ఆధ్వర్యం లో వయోవృ ద్ధులు దివ్యాంగులకు ఉచిత పరికరాలు అ ందజేయు అవగాహన క్యాంపు శిబిరాన్ని ఏర్పా టు చేశారు ఈ శిబిర ంలో నియో జకవర్గ ంలోని ఐదు మండలాల నుంచి వందలాదిమంది దివ్యాం గులు వృత్తులు వికలాంగులు హాజరై తమకు అవసరమైన పరికరాల కోసం దరఖాస్తులు చేసుకున్నారు అవగాహన కార్యక్రమంలో జిల్లా వికలాంగుల సంక్షేమ అధికారి రామ్ గోపాల్ రెడ్డి ఐసిడిఎస్ సిడిపిఓ బాల త్రిపుర సుందరి. లయన్స్ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు శిబిరానికి వచ్చిన దివ్యాంగులు వృద్ధులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులకు వృద్ధులకు చేయూతనందించేందుకు ఎలెంకో సంస్థ శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి అవసరమైన పరికరాలు అందజేస్తామని తెలిపారు.

## మృతుని కుటుంబాలకు వడ్డెర సంఘం ఆర్థిక సహాయం

**ఖమ్మం రూరల్, సూర్య మేజర్ న్యూస్**



ఈరోజు మరణించిన ఇరువురి వడ్డెర కుటుంబ సభ్యులకు దహన సంస్కారాలు నిమిత్తం ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. వేముల జంపన్న తల్లి వేముల వెంకటమ్మ అదేవిధంగా చల్లా శ్రీను తల్లి చల్లా వెంకమ్మ వయసు రిత్యా వచ్చిన అనారోగ్య కారణలతో గురువారం మరణించారు. విషయం తెలుసుకున్న వడ్డెర సంఘ అధ్యక్ష కార్యదర్శులు గుంజా శీను, కూరాకుల మల్లికార్జున్ వారి మృతదేహాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే ఇరువురి కుటుంబ సభ్యులను పరామర్శించి వడ్డెర సంఘం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. తక్షణ సహాయం కింద దహన సంస్కారాల నిమిత్తం ఒక్క కుటుంబానికి 10,000 చొప్పున 20వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. వారితో పాటు వడ్డెర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ను కలిసిన బిజెపి శ్రేణులు

### -దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి...

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**



సత్తుపల్లి లో బిజెపి పార్టీ కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలపై చర్య తీసుకోవాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ను గురువారం బీజేపీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్, ఓ బీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు టేకుమట్ల.వీరు గౌడ్ కలిసి వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రెచ్చిపోతున్నారని రాష్ట్రం అధికారంలో వున్నారని దీమతో బిజెపి పార్టీ నాయకుల పై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హెచ్చరిస్తూ దాడిని ఖండించారు. పార్టీ కార్యాలయం,కార్యకర్తలపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపి సునీల్ దత్ సి కోరారు.కలిస్ఇన్వారిలో గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు రాథోడ్,దార్ల.శంకర్ గౌడ్,శాసనాల.సాయి రామ్ ఉన్నారు.

## గత 4 నెలలు నుండి ఆపిన వేతనాలు ఇవ్వండి సారూ ?

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఫిబ్రవరి 13 :**




వేతనాల కోసం 8 వ , రోజున మోకాళ్లపై నిరసన కల్లూరు లోని తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి ముందు వేతనాల కోసం మోకాళ్లపై నిరసన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దండు ఆదినారాయణ మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం మరియు కాంట్రాక్టర్ కు చలనం లేదని జనవరి నెలలో సమ్మె నోటీస్ ఇచ్చిన కూడా రెండవ నెలలు స్పందన లేకపోవడంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు గత వారం రోజులుగా పలు విధాలుగా రోజువారి కార్యక్రమంలో భాగంగా వేతనాల కోసం నిరసన చేస్తూ ఆందోళన కార్యక్రమం చేస్తున్న స్పందన లేకపోవడంతో ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ గార్డులు ఇబ్బందులు పడుతున్నారని గత ఏడు నెలల క్రితం సమ్మె నోటీస్ ఇస్తే వేతనాలు వేశారని మళ్ళీ సమ్మె నోటీస్ జనవరి నెలలో ఇచ్చామని నాలుగు నెలలుగా కార్మికుల జీతాలు ఇవ్వడంలో కాంట్రాక్టర్ మరియు ప్రభుత్వ అధికారులు, నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని ,అన్నారు. గత వారం రోజులుగా ప్రతిరోజు ఒక గంట నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఆసుపత్రి అధికారికి వినతి పత్రం సమర్పిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు సత్తుపల్లి డివిజన్ మహిళా సమైక్య కన్వీనర్ షేక్ రంజాన్ బి ఏఐటీయూసీ మండల నాయకులు దామాల దయాకర్ రావు ఆసుపత్రి కార్మికులు వంశీ ప్రమోద్ నాగమణి కోటేశ్వరి సరోజినీ జాన్ బి తదితరులు పాల్గొన్నారు.

# బ్యాలెట్ పేపర్ ముద్రణకు ఫిబ్రవరి 17 లోపు సీల్డ్ కొటేషన్లు సమర్పించాలి.....

**-కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల నిమిత్తం బ్యాలెట్ పేపర్ల ముద్రణకు ఆసక్తి గల ప్రింటింగ్ ప్రెస్ వారు ఫిబ్రవరి 17 లోపుసీల్డ్ కొటేషన్లు సమర్పించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలు -2025 నిమిత్తం బ్యాలెట్ పేపర్ ముద్రణ చేయుటకు ఆసక్తి కలిగిన ప్రింటింగ్ ప్రెస్ షాప్ వివరాలు, రోజు వారి ముద్రణ సామర్థ్య వివరాలతో ఫిబ్రవరి 17 మధ్యాహ్నం 2.00 గంటల లోపు ముఖ్య కార్యనిర్వహణ అధికారి, జిల్లా ప్రజాపరిషత్, ఖమ్మం నందు సీల్డ్ కొటేషన్ లు సమర్పించి, ఫిబ్రవరి 19న సాయంత్రం 4.00 గంటలకు జిల్లా కొనుగోలు కమిటీ ద్వారా ముద్రణ ధరలు ఫైనల్ చేసే సమావేశానికి హాజరు కావాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# తల తాకట్టు పెట్టైనా ఇరవై లక్షల ఇళ్లు కట్టిస్తాం...

**-రెవిన్యూ మంత్రి పొంగిలేటి.శ్రీనివాసరెడ్డి**
**-రాబోయే నాలుగేళ్లలో ఆ లక్ష్యాన్ని చేరుకుంటాం**
**-మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మంత్రి పొంగులేటి,ఏం ఎల్ ఏ రాందాస్**









**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**
తల తాకట్టు పెట్టైనా రాబోవు నాలుగేళ్లలో రాష్ట్ర వ్యాప్తం గా ఇరవై లక్షల ఇళ్లు కట్టిస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.ఇల్లు లేని ప్రతీ పేదవానికి కట్టించి ఇవ్వడమే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. కొణిజర్ల మండలం కొండవనమంలో శ్రీ బాలాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. పుట్టిన ఊరుని కన్న తల్లితండ్రులను మరిచి పోతున్న ఈ రోజుల్లో తను పుట్టి పెరిగిన ఈ ఊరికి ఏదోక సాయం చేయాలనే తపనతో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసిన బాలాజీ ఎస్టేట్ చైర్మన్ వత్సవాయి రవిని, ఆయన శ్రేయోభిలాషి మాజీ ఎంపీపీ గోసు మధును ఈ సందర్భంగా అభినందించారు.ఇద్దరు జోడీగా పనిచేస్తూ గ్రామ అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని వారిద్దరిని రామలక్ష్మణులుగా అభివర్ణిస్తూ అభినందించారు. రాబోవు మూడు నాలుగు రోజుల్లో సన్నాలకు బోనస్ పడుతుందని రైతులు ఆందోలన చెందాల్సిన అవసరం లేదన్నారు.ఇచ్చిన మాట్లు కట్టుబడి వున్నమనీ ఇప్పటి వరకు మూడు ఎకరాలు వరకు రైతులకు రైతు భరోసా అందిందని అంతకంటే ఎక్కువ ఎకరాలు వున్న వారికి త్వరలోనే పడుతుందని పేర్కొన్నారు.పదేళ్ల పాటు పాలించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని,ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ ఆర్థిక వనరులను సమకూర్చు కుంటూ రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు మంత్రి పొంగులేటి వివరించారు..ఏదైనప్పటికీ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారంగా ప్రతీ హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో నెరవేరుస్తూ వస్తున్నామన్నారు. స్థానిక ఎమ్మెల్యే కృషితో గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు అయ్యాయన్నారు. కులగణనలో పాల్గొనని వారి కోసం మరొక మారు కులగణన చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు.పూర్తి కులగణన చేపట్టిన తర్వాతే వచ్చిన నివేదిక ప్రకారం రిజర్వేషన్ ఆలోచన చేసి స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తుళ్ళూరు.బ్రహ్మయ్య,బొర్రా.రాజశేఖర్, వడ్డే.నారాయణరావు,సూరంపల్లి.రామారావు,మహిళ అధ్యక్షురాలు,దొబ్బాల .సౌజన్య, కోసూరి.శ్రీను, పరికపల్లి.శ్రీనివాసరావు,గుండ్ల.కోటేశ్వరరావు,చేరుకుమళ్ళ.రవి,రాయల. పుల్లయ్య,స్థానిక,మండల నాయకులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని కలిసిన మాజీ మంత్రి పువ్వాడ..

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని కలిసి జరగబోయే పరిణామాలు పార్టీ చేపట్టాల్సిన కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసున్న పథకాలపై చర్చించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టి మోసం చేసి అధికారంలోకి వచ్చి అన్ని పథకాలను నీరుగార్చి అధికారాన్ని ఎంజాయ్ చేస్తూ కాలం గడుపుతుందని ప్రజలను మోసం చేసిన ప్రభుత్వంపై మనము పోరాడి ప్రజలకు అందేలా చూడాలని కేసీఆర్ అన్నారు.ఖమ్మం నియోజకవర్గ నాయకులను కార్యకర్తలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటూ అండగా ఉంటానని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.

# రాబోయే స్థానిక ఎన్నికల్లో సత్తా చా టాలి!

**కామేపల్లిసూర్యమేజర్ న్యూస్**



ఎప్పుడు ఏ ఎన్నికలు వచ్చినా గెలుపు బీఆర్ఎస్ పార్టీదేనని ఆ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు అంతోటి అచ్చ య్య, ఉపాధ్యక్షుడు మల్లెంపాటి శ్రీనివాసరావు, సామ మోహన్ రెడ్డి, ప్రధానకార్యదర్శి కాట్రాల రాంబాబు అన్నారు. గురువారం కామేపల్లిలో నిర్వహించిన మండల పార్టీ సమావేశంలో వారు ప్రసంగించారు .ఎన్నికల నాటి వాగ్దానాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు.ఈ సమావేశం లో జిల్లా నాయకులు మూడు కృష్ణ ప్రసాద్ నాయక్, వడియా ల కృష్ణారెడ్డి,బోడెపూడి వీర ప్రతాప్,మండల నాయకులు బట్టు శంకర్ నాయక్, చిప్పల పల్లి శ్రీనివాసరావు, ముత్యం రామకృష్ణ,దారావత్ రాందాస్ నాయక్, కన్నమాల వెంకటేశ్వ ర్లు, కన్నమాల రాంబాబు, మే దర శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు .తొలుత మండల స్థాయిలో ముఖ్య నాయకు లతో కూడిన సమన్వయ కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేయడం జరిగింది.

# ప్లాస్టిక్ వాడకం దారులకు జరిమానా

**సూర్య ప్రతినిధి ఖమ్మం**
జూబ్లీ క్లబ్ దగ్గర వీధి వ్యాపారులు ప్లాస్టిక్ కవర్లలో పండ్లు అమ్ముతున్నందున వారికి 2000 రూపాయల చొప్పున మున్సిపల్ అధికారులు గురువారం జరిమానా విధించడం జరిగినది. వీధి వ్యాపారులు ఎవరు ప్లాస్టిక్ కవర్స్ వాడ వద్దని మున్సిపల్ అధికారులు వారిని హెచ్చరించారు. వరదయ్య నగర్ లో గేదెల ఫామ్ వారు చెత్తాచెదారం, గేదెల పెంట మొత్తం సైడ్ కాలువలోకి వదులుతున్నందున దానివల్ల నీరు పోకుండా స్ట్రక్ అయి ఆ ప్రాంత వాసులకి ఇబ్బంది కలగజేసినందుకుగాను ఆ గేదెల యజమానులకు 2000 రూపాయల చొప్పున జరిమానా విధించడం జరిగినది. మొత్తం 8000 రూపాయల జరిమానా మున్సిపల్ అధికారులు విధించడం జరిగినది.



# గురుకులాల పనివేళలు మార్చాలి- టిఎస్ యుటిఎఫ్.

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
గురుకులాల పనివేళలను విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అనుకూలంగా శాస్త్రీయంగా నిర్ణయించాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి డిమాండ్ చేశారు. గురువారం టిఎస్ యుటిఎఫ్ మరియు టి. పి. టి.ఎఫ్ ఆధ్వర్యంలో పెనుబల్లి మండలంలోని పలు పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలను వివరించారు. ఈ నెల మొదటి తేదీన వేతనాలు ఇస్తామన్న హామీ మోడల్ స్కూల్స్, గురుకులాల్లో అమలు జరగడం లేదన్నారు. రెండేళ్ళుగా ఉపాధ్యాయుల సప్లిమెంటరీ బిల్లులు, సెలవు జీతాలు, మెడికల్ రీయింబర్స్ మెంట్, జిపిఎఫ్, జిఎల్ఐ తదితర బకాయిలు ట్రెజరీలో ఆమోదం పొందినప్పటికీ ఇకుబేర్ లో పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. రిటైరైన ఉద్యోగుల గ్రాట్యుటీ, కమ్యుటేషన్ తదతర రిటైర్మెంట్ బెనిఫిట్స్ సంవత్సర కాలంగా విడుదల కాక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మండల కేంద్రంలో జి. వీరస్వామి అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు అందుబాటులో ఉండి విద్యారంగం, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ఆదర్శంవంతమైన పనితీరు కనబరిచిన ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ని మరోసారి ఎమ్మెల్సీ గా అత్యధిక మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలిపించడానికి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.



# సమర్థవంతమైన పరిపాలనతో నగరంలో మెరుగైన సేవలు అందించాలి...

-ప్రజలకు సేవ చేసే భావన ఉంటేనే జిల్లాలో ఉండాలి.. ఇష్టానుసారంగా వ్యవహరిస్తే వేటు తప్పదు

-ప్రైవేట్ ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకొనిపోకుండా చర్యలు,-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

-ప్రతి రోజు చెత్త సేకరణ, డంప్ యార్డ్ కు తరలింపుపై డివిజన్ల వారీగా ప్రణాళిక

-వేసవికాలంలో త్రాగునీటి సరఫరా సజావుగా జరిపేందుకు కార్యాచరణ

-వ్యాధులు ప్రబలకుండా చర్యలు, -15 రోజులలో షాపింగ్ మాల్స్ లో ర్యాంప్ లు ఏర్పాటు చేసేలా నోటీసులు జారీ

-మున్సిపల్ కార్యకలాపాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్






**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం నగర కార్పొరేషన్ పరిధిలో ప్రజలకు, సమర్థవంతమైన పరిపాలనతో మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కార్యకలాపాలపై మునిసిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇన్చార్జి మునిసిపల్ కమీషనర్ డా. పి. శ్రీజతో కలిసి అధికారులతో సమీక్షించారు. పారిశుధ్య నిర్వహణ, చెత్త సేకరణ విధానం, ఖాళీ స్థలాలు, నీటి సరఫరా ప్రణాళిక, టౌన్ ప్లానింగ్, పన్ను వసూలు, ఫిర్యాదుల పరిష్కారం వంటి పలు అంశాల పై కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో చెత్త పేరుకుపోతున్న 1248 ఖాళీ స్థలాలను గుర్తించడం జరిగిందని, వీటిలో ఎన్ని శుభ్రం చేశామో వాస్తవిక వివరాలతో నివేదిక అందించాలని అన్నారు. ప్రైవేటు స్థలాలలో పేరుకుపోయిన చెత్తను తొలగించడంతో పాటు మరొకసారి అక్కడ చెత్త పేరుకొని పోకుండ చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రైవేటు ఖాళీ స్థలాలకు ఫెన్సింగ్, ఇతర ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా స్థల ఓనర్లకు నోటీసులు జారీ చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణలో ముందుగా బేసిక్స్ ను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. డంప్ యార్డ్ వద్ద సిమెంట్ రోడ్లను ఏర్పాటు చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్పోరేషన్ పరిధిలో ప్రతి రోజూ చెత్త సేకరించి, డంపింగ్ యార్డ్ కు తరలించేలా క్షేత్ర స్థాయి పరిశీలన చేసి 15 రోజులలో డివిజన్ల వారీగా ప్రణాళికలు సమర్పించాలని అన్నారు. నగరం కార్పొరేషన్ పరిధిలో మార్కెట్, జ్యూస్ షాపులు, హెూటల్స్, నాన్ వెజ్ దుకాణాలు, ఫంక్షన్ హాల్స్ మొదలగు వాణిజ్య కార్యకలాపాల నుంచి చెత్త సేకరణకు ప్రత్యేక చర్యలు తీసుకో వాలని, వ్యాపారుల నుంచి రెగ్యులర్ గా ఫీడ్ బ్యాక్ తీసుకుంటూ చెత్త సేకరణ సమయాలలో మార్పులు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి డివిజన్ లో అపరిశుభ్రంగా ఉండే ప్రాంతాలను హాట్ స్పాట్ లకు జియో ట్యాగ్ చేయాలని, కార్పొరేషన్ పరిధిలో ముందుగా 10 హాట్ స్పాట్ లను పూర్తి స్థాయిలో శుభ్రం చేసి, అక్కడ ముందు ఎలా ఉంది, తరువాత ఎలా ఉందో ఫోటోలు పెట్టాలని కలెక్టర్ తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ ప్రత్యేక డ్రైవ్ చేపట్టి పూర్తిస్థాయిలో శుభ్రం చేయాలని అన్నారు. జిల్లా ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో బృందాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. కమర్షియల్ చెత్త సేకరణలో అవసరమైన చర్యలు తీసుకునేలా చూడాలని, పారిశుధ్య నిర్వహణలో కార్పొరేషన్ కు సహకరించని వ్యాపారుల ట్రేడ్ లైసెన్స్ ను రద్దు చేసేందుకు సైతం వెనుకాడవద్దని కలెక్టర్ తెలిపారు. రాబోయే వేసవి కాలంలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో త్రాగునీటి సరఫరాకు ఇబ్బందులు కలగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, నీటి లీకేజీ లను అరికట్టాలని, పైప్ లైన్ లో అవసరమైన మరమ్మత్తులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. గతంలో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు అధికంగా వచ్చిన డివిజన్ లలో వ్యాధుల నియంత్రణకు ముందుగానే ప్రణాళికలు తయారు చేసుకుని అధికారులు సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని, షాపింగ్ మాల్స్, వాణిజ్య షాపుల ఆక్రమణలను తొలగించాలని, ఫుట్ పాత్ ఆక్రమణలపై నోటిసులు జారీ చేసి షిఫ్ట్ చేయించాలని అన్నారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ఉన్న షాపింగ్ మాల్స్, వాణిజ్య సముదాయాలలో దివ్యాంగుల సౌకర్యార్థం ర్యాంపులను 15 రోజులలో ఏర్పాటు చేసే విధంగా నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. ర్యాంపుల నిర్మాణంలో రోడ్ల ఆక్రమణ జరగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. వాణిజ్య వ్యాపారాలు ఇష్టారీతిన రోడ్లపై ఫ్లెక్సీలు, హెూర్డింగులు ఏర్పాటు అవుతున్నాయని, అనుమతి లేకుండా ఫ్లెక్సీలు ప్రింట్ చేసిన ప్రింటింగ్ ప్రెస్ యాజమాన్యాలకు, వ్యాపారులకు భారీగా జరిమానాలు



విధించాలని కలెక్టర్ ఆదేశించారు. జూబ్లీ, నెహ్రూనగర్, ఎన్.ఎస్.పి. కెనాల్, స్టేడియం, కోర్టు, గుంటుపల్లి సత్రం వద్ద షాప్స్ బయటికి రావడం వల్ల ట్రాఫిక్ సమస్య అధికం అవుతుందని, ట్రాఫిక్ పోలీస్, మున్సిపాలిటీ సమన్వయంతో రోడ్ల పైకి వచ్చిన షాప్స్ తొలగింపుకు నోటీసులు జారీ చేయాలని అన్నారు. వారం రోజుల పాటు అక్కడి వ్యాపారులకు సర్ది చెప్పి సామరస్యంగా పని జరిగేలా చూడాలని, వారం తర్వాత నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలో రోడ్డు కట్టింగ్ అనుమతులను నిబంధనల ప్రకారం జారీ చేయాలని, అనుమతి లేకుండా రోడ్డు కటింగ్ చేస్తే వాహనాలను సీజ్ చేయాలని అన్నారు. కార్పొరేషన్ పరిధిలో రోడ్లు నాణ్యత లేకుండా ఉన్నాయని, కొత్త రోడ్లు కూడా త్వరగా పాడవుతున్నాయని అన్నారు. నూతనంగా నిర్మించే రోడ్ల నాణ్యత పరీక్షించే వరకు బిల్లుల చెల్లింపు చేయవద్దని అన్నారు. నగరంలో జరుగుతున్న నిర్మాణాల సామాగ్రి, ఇటుకలు, ఇసుక, సిమెంట్ రోడ్ల పై వేసే అవకాశం ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వవద్దని, ఎవరైనా వేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని, భారీగా జరిమానాలు విధించాలని, ఈ జరిమానా వార్తలను పత్రికలలో ప్రచురించాలని, అనుమతులు జారీ చేసే సమయంలోనే దరఖాస్తుదారులకు ఈ అంశాలను తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోడ్డు మీడియన్ దగ్గర మట్టి కుప్పలు తొలగించాలని, నగరంలో స్ట్రీట్ లైట్స్ పని తీరు మానిటర్ చేయాలని అన్నారు. ప్రజలకు సేవ చేసే భావన ఉంటేనే జిల్లాలో ఉండాలని, నగరంలో పారదర్శకంగా సమర్థవంతమైన పాలన అందించాలని, రూల్స్ ను అతిక్రమించి ఇష్టారీతిన వ్యవహరిస్తే వేటు తప్పదని, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, తనకు పని కంటే ఎవరు ముఖ్యం కాదని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇన్చార్జి మునిసిపల్ కమీషనర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ గత సమీక్షలో తీసుకున్న నిర్ణయాల మేరకు ప్రతి డివిజన్ కు పారిశుధ్య ప్రణాళిక, కార్పొరేషన్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. డివిజన్ల వారీగా ఖాళీ స్థలాల జాబితా తయారు చేసి చెత్త వేయకుండా ఓనర్లకు నోటీసులు జారీ చేయాలని అన్నారు. ఫిబ్రవరి నెలాఖరు నాటికి షాపింగ్ మాల్స్ లో ర్యాంప్ ఏర్పాటు పూర్తి కావాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అసిస్టెంట్ కమీషనర్ షఫీఉల్లా, ఎస్.ఈ. వి. రంజిత్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ క్రిష్ణాలాల్, ఏ.సి.పి. వసుంధర, ఉద్యానవన శాఖ అధికారిణి రాధిక, శానిటరీ సూపర్వైజర్ సాంబయ్య, రెవెన్యూ అధికారి జి. శ్రీనివాస రావు, ఇన్చార్జి డిసిపి రాజ్ కుమార్, ట్రాఫిక్ ఎస్.ఐ. రవి, మెప్మా పి.డి. మహేందర్, టి.ఎం.సి. సుజాత, బిల్డింగ్, శానిటరీ ఇన్స్పెక్టర్ లు, ఇంజినీరింగ్, తదితరులు, పాల్గొన్నారు.

# నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలి.....

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

-మున్నేరు నదీ పరివాహక ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్









**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి మున్నేరు నదీ పరివాహక ప్రాంతంలో పర్యటించి పారిశుధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మంచికంటి నగర్, బొక్కలగడ్డ మున్నేరు నదీ ప్రాంతంలో కాలినడకన నడిచి ఆ ప్రాంత నివాసితులతో శానిటేషన్, త్రాగునీరు, విద్యుత్, ఉపాధి పనులు, తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఓపెన్ ల్యాండ్ లను పరిశీలించి చెత్త పేరుకొని పోకుండా ఫెన్సింగ్ ఏర్పాటుకు సంబంధిత స్థల యజమానికి తెలియజేయాలని మునిసిపల్ అసిస్టెంట్ కమీషనర్ షఫీ ఉల్లాను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ నీటీ ప్రవాహానికి అంతరాయం లేకుండా కాల్వలను శుభ్రం చేయాలని అన్నారు. డ్రైయిన్లకు ఉన్న మరమ్మత్తులు పూర్తి చేయాలని, సిసి ఏర్పాటు చేయాలని, ప్రతి ఇంటికి చెత్త సేకరణ బండి వచ్చేలా చూడాలని, 3 బ్రిడ్జిల వద్ద చెత్త అధికంగా ఉందని, వీటిని ఎప్పటి కప్పుడు శుభ్రం చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. మున్నేరు నదీ పరివాహక ప్రాంతం మహిళలతో మాట్లాడుతూ, మహిళా సంఘాలు చర్చించుకొని టైలరింగ్, వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని, వాటి గ్రౌండింగ్ కు రుణాలు మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో



బాగా చూస్తున్నారా, వైద్యం అందుతుందా వివరాలు తెలుసు కున్నారు. అక్కడున్న మహిళా తన అమ్మాయికి కంటి చూపు సమస్య ఉన్నదని తెలుపగా, సదరం క్యాంపులో చూపుకు సంబంధించి పరీక్షలు చేసి సర్టిఫికెట్ మంజూరు చేస్తామని అన్నారు. గతంలో వరద బీభత్సం వచ్చిందని, భవిష్యత్తులో వరద కష్టాలు పునరావృతం కావద్దంటే మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మించాలని, దీనికోసం ఎవరి ఇళ్లయినా తీయాల్సి వచ్చినా నూతన ఇండ్లు అందించిన తర్వాత తొలగిస్తామని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు మున్నేరు నదీ వద్ద శ్రీశ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవస్థానం దగ్గర ఉన్న సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్ద వద్ద కొబ్బరికాయ కొట్టారు. మున్నేరు వాగుకు ఇరువైపులా రిటైనింగ్ వాల్ ఏర్పాటు చేస్తున్నామని, రిటైనింగ్ వాల్ నిర్మాణం అయిన తర్వాత గద్దెల వద్ద అవసరమైన ఏర్పాట్లను పరిశీలించి, సౌకర్యాల కొరకు చర్య లు చేపడతామని తెలిపారు. ఇండ్లు లేని పేదలకు దశల వారిగా ఇంది రమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ అసిస్టెంట్ కమీషనర్ షఫీ ఉల్లా, జవాను, మునిసిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ భారం కాదు... భరోసా

-రోడ్డు భద్రత ఒక నినాదం కాదు.ఒక జీవన విధానం

- మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య, - డ్రైవర్లు,ఒనర్లలతో ప్రతిజ్ఞ

**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్ )-**



హెల్మెట్ భారం కాదు భరోసా కల్పిస్తుందని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య అన్నారు. అతివేగం ఎంతో ప్రమాదం అవగాహన సదస్సులో డ్రైవర్లు,ఒనర్లలతో ఆయన ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత ఒక నినాధం కాదని ఒక జీవన విధానం అని అన్నారు.. డ్రైవర్లు విధినిర్వహణలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని ఎట్టి పరిస్థితుల్లో మద్యం సేవించి వాహనాలను నడపొద్దని, విధిగా సీటుబెల్టు ధరించాలని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు అతి జాగ్రత్తగా ఉండాలని వాహనం పూర్తి కండిషన్ చెక్ చేసుకున్న తర్వాతనే నడపాలని ఏమాత్రం సమస్య ఉందని అనిపించినా వెంటనే పరిష్కరించుకున్న తర్వాతనే వాహనాన్ని నడపాలన్నారు. మైనర్లకు ఎట్టిపరిస్థితుల్లో వాహనాలను నడపడానికి ఇవ్వవద్దని సూచించారు. అనునిత్యం రోడ్లపైకి లక్షల్లో వాహనాలు వస్తుంటాయని ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రాణాలకు ప్రమాదం అన్నారు. అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడపడం పెద్ద నేరమని తప్పకుండా లైసెన్సు పొందిన తర్వాతనే వాహనాలను నడపాలని సూచించారు.వాహన ఓనర్లు కూడా డ్రైవర్లను నియమించుకునే ముందు లైసెన్సులను పరిశీలించిన తర్వాతనే నియమించుకోవాలని సూచించారు. కార్యాలయంకు వచ్చిన వాహన దారులు రవాణా శాఖ సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

# ఘనంగా అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట

-పాల్గొన్న వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్







**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**

మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి, శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి, పోతురాజు ఆలయాల్లో హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆలయ అభివృద్ధి ప్రదాత మారగాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం వైభవంగా జరిగింది.

మూడు రోజులు పాటు జరిగిన కార్యక్రమాల్లో చివరి రోజు అమ్మవార్ల ప్రతిష్ట, యంత్రాణుష్టాలు, విగ్రహాలకు అభిషేకా లు, ఆలయ సంపోషణం, పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం భక్తు లకు మహా అన్నప్రసాదా వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అమ్మ వార్లను దర్శించుకోవడానికి భక్తులు పోటెత్తారు. అన్నపురెడ్డిపల్లి గ్రామ ంలో లాకావత్ నగర్ లోని శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి, ధారావత్ నగర్ లోని శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి, వడ్డెర నగరంలోని శ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయాలు మూడు ఒకేసారి ప్రతిష్టా కార్యక్రమం నిర్వహించడంతో గ్రామములో పండగ వాతావరణం నెలకొంది. అమ్మవార్లకు ఇంటి ఆడబి డ్డలు బోనం ఎత్తి మొక్కుబడులు చెల్లించుకున్నారు. అమ్మవార్లను వైరా ఎమ్మెల్యే రామ్ దాస్ నాయక్, అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

గ్రామంలో మూడు దేవాలయాలను ఏకకాలంలో నిర్మించి అమ్మవార్లను ప్రతిష్ట జరిపించిన ఆలయాల అభివృద్ధి ప్రదాత మారగాని శ్రీనివాసరావును అభినంది ంచారు. ఈ సందర్భంగా ఆయన వాళ్ళని శాలవ తో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పోలీసు శాఖ చర్యలు : పోలీస్ కమిషనర్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**








వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల కట్టడికి తీసుకుంటున్న ప్రత్యేక చర్యలలో భాగంగా వేగాన్ని నియంత్రించేందుకు150 సోలార్ బ్లింకింగ్ బారికేడ్స్, అదేవిధంగా పోలీస్ శాఖలో ఎవిడెన్స్ ఆధారిత పోలీసింగ్ కోసం ప్రతి పోలీస్ స్టేషన్ కు కొత్తగా రెండు కంప్యూటర్ ట్యాబ్‌లను అందజేశారు. 10 డిజిటల్ కెమెరాలు, 27 బ్రీత్ ఎనలైజర్, 60 కంప్యూటర్ ట్యాబ్‌లు, 02 స్పీడ్ లేజర్ గన్స్, ఇతర పరికరాల తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్లో అందుబాటులో తీసుకొచ్చి నట్లు తెలిపారు.ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి వేగ నియంత్రణకు సోలార్ బ్లింకింగ్ బారికేడ్స్ ఏర్పాటు చేసినట్లు తెలి పారు. అదేవిధంగా మద్యం తాగి వాహనాలు నడిపేవారిపై కఠిన చర్య లు తీసుకునేందుకు నిరంతరం డ్రంకెన్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వ హించాని పోలీస్ అధికారులకు ఆదేశించిట్లు తెలిపారు. తప్పు చేసిన వారు చట్టం నుండి తప్పించుకోకుండా పోలీస్ శాఖలో ఎవిడెన్స్ ఆధా రిత పోలీసింగ్ లో భాగంగా కేసుల విచారణ, డయల్ 100 కాల్స్ స్పం దనతో పాటు వీడియో, ఫోటోగ్రాఫీ ఎవిడెన్స్ వచ్చే విధంగా ప్రతి పోలీస్ స్టేషన్ కు కొత్తగా రెండు కంప్యూటర్ ట్యాబ్ లు అంజేసినట్లు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వారికి జరిమానా వేసేందుకు డిజిటల్ కెమెరాలు ఉపయోగించాలని పోలీస్ అధికారులు సూచించారు. రహదారులపై వేగంగా దూసుకెళ్తున వాహనాలను కట్టడి చేసేందుకు స్పీడ్ లేజర్ గన్స్ ను ఖమ్మం రూరల్ , వైరా డివిజన్ ప్రాంతాలలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు, ఇతర వాహనచోదకులు సీటు బెల్టు ధరించాలన్నారు. ర్యాష్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపవద్దన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సిటీ పోలీస్ యాక్ట్ అమలు చేస్తూ..అసాంఘిక కార్యాకాలపాలు, నేరాల నియంత్రణ, సైబర్ నేరాలు, గంజాయి వంటి మత్తు పదార్థాల కట్టడికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమాజ శ్రేయస్సు కోసం ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## ఆలయ ప్రాంగణంలో విస్తృతంగా తులసి మొక్కలు నాటాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)-**





ఆలయ ప్రాంగణంలో విస్తృతంగా తులసి మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ భద్రాచలం అనుబంధ ఆలయం అయిన పర్ణశాల ఆలయమును గురువారం సందర్శించారు. ఈ సంద ర్భంగా ఆయన ఆలయ ప్రాంగణం మొత్తం ఔషధ మొక్కలు అయిన తులసి మొక్కలను విరివిగా నాటాలని, అందుకోసం దేవస్థానం వారు సూచించిన ప్రదేశమును పరిశీలించారు. స్థానిక పంచాయతీ అధికారుల సహకారంతో తులసి మొక్కలను వేయాలని, పర్ణశాల ఆలయం ప్రక్కన గల దారి మొత్తం షాపులతో క్రిక్కిరిసినందున ఏ విధమైన అవాంఛనీయ ఘటనలు జరగకుండా, పర్ణశాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా ఏ విధమైన చర్యలు తీసుకోవాలో తగు విధమైన ప్రణాళికను తయారు చేయవలసినదిగా, ఆలయ రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా షాపులను వేరొక చోటకు మార్చు విధంగా సరైన ప్రణాళికలు సిద్ధం చేయవలసినదిగా పంచాయతీ మరియు దేవస్థానం అధికారులకు ఆదేశించారు. ఆలయం ఎదుట విప్ప పువ్వులు అమ్ముకునే వారి వద్ద ఆగి వారి నుండి వివరాలు తెలుసుకొని కొంత విప్ప పువ్వు కొనుగోలు చేసారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం దేవస్థానం ఈవో రమాదేవి, దేవస్థాన ఈఈ , పంచాయతీ సెక్రెటరీ పర్ణశాల ఆలయ ఇన్చార్జి తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో శివరాత్రి జాతర విజయవంతం చేయాలి

-ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**



మండల కేంద్రంలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయంలో ఈనెల 26న మహా శివరాత్రి ని పురస్కరించు కొని మూడు రోజులపాటు జరిగే జాతర ఏర్పాట్లకు గురువారం ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పలు శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గత సంవత్సరం వలె ఈ సంవత్సరం కూడా పలు శాఖల అధికారుల సమన్వయంతో జాతర విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, డిప్యూటీ తహశీల్దార్ జగదీశ్వరి, ఎంపీడీవో మహాలక్ష్మి, పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తుళ్లూరు బ్రహ్మయ్యకు దయాకర్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



డీసీసీబీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తుళ్లూరు బ్రహ్మయ్య పుట్టిన రోజు సందర్భంగా తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పూల మొక్క ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో బ్రహ్మయ్య మరిన్ని రాజకీయ పదవులు అలంకరించాలని ఆకాంక్షిస్తున్నట్లు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు.

# పాఠశాలల్లో ఘనంగా ఇంగ్లీష్ లాంగ్వేజ్ డే వేడుకలు

### నైటింగేల్ ఆఫ్ ఇండియా సరోజినీ దేవి కి ఘన నివాళులు

### ఆంగ్ల భాషలో పట్టు సాధించండి.. ప్రపంచాన్ని జయించండి

### ఈఎల్‌టిఎ జిల్లా అధ్యక్షుడు షేక్ దస్తగిరి




**చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్)-** ప్రపంచాన్ని జయించాలంటే గ్లోబల్ లాంగ్వేజ్ ఆంగ్ల భాష ఎంతో అవసరం అని ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ సంఘము భద్రాది కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు షేక్ దస్తగిరి అన్నారు. గురువారం ప్రభుత్వ విద్యా శాఖా ఆదేశాల ప్రకారంగా ఆంగ్ల భాషా దినోత్సవ, సరోజిని నాయుడు జయంతిని పురస్కరించుకొని భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో వేడుకలు నిర్వహించారు విద్యార్థులకు పలు రకాల పోటీలను నిర్వహించారు. అన్నపురెడ్డి పల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజాపురంలో ముఖ్య అతిధిగా షేక్ దస్తగిరి పాల్గొన్నారు విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలను, శాస్త్ర సాంకేతిక రంగాలలో మరిన్ని పరిశోధనలు చేయాలన్న, విద్యార్థులు తప్పనిసరిగా ఆంగ్లభాష నైపుణ్యాలని పెంపొందించుకోవాలన్నారు. ఆంగ్లం ప్రతి వ్యక్తికి ఆక్సిజన్ వంటిదని, ఉన్నత చదువులలో మరింత రాణించాలన్న, ప్రపంచంలో మన భారతదేశ ఖ్యాతిని పెంపొందించాలన్న ఆంగ్ల భాష ఎంతో అవసరం అని అందుకని విద్యార్థిని విద్యార్థులు ఆంగ్లంపై పట్టు సాధించేందుకు నిరంతరం ప్రయత్నం చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయులు ఇంగ్లీష్ లాంగ్వేజ్ డే ను ఘనంగానిర్వహించారన్నారు.అనంతరం సరోజినీ నాయుడు జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా పూలతో సరోజినీ దేవికి నివాళులర్పించారు. సరోజినీ నాయుడు యొక్క జీవిత చరిత్రను ఆమె ఆదర్శాలను విద్యార్థులకు వివరించారు.నైటింగేల్ ఆఫ్ ఇండియా గా భారత దేశ కీర్తి ప్రతిష్టలను నలు దిశలకు వ్యాపింప చేశారన్నారు. భద్రాద్రి కొత్తగూడెం ఇంగ్లీష్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మీరాహుస్సేన్ మాట్లాడుతూ గవర్నమెంట్ స్కూల్స్ లో ఇంగ్లీష్ మీడియాని బలోపేతం చేయుటకు ఆంగ్ల టీచర్స్ కు కెపాసిటీ బిల్డింగ్, విద్యార్థులలో ఆంగ్ల నైపుణ్యాలను పెంచడానికి ఎన్నో పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.పి.బి పానెల్ బోర్డుతో ఆంగ్లంలో క్విజ్ పోటీలను విద్యార్థులకు నిర్వహించారు. ఆంగ్లంపై ఆసక్తి పెరిగేందుకు రైమ్స్ నేర్పించారు ఈ కార్యక్రమంలో ఎల్ల జిల్లా అకాడమిక్ సెల్ కో కన్వీనర్ జె రవికుమార్, పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం బి నాగరాజు, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, బాలు, భాస్కర్,కేవీఆర్ వరప్రసాద్, విద్యార్థిని. విద్యార్థులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన



**పాల్వంచ రూరల్, సూర్య(మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని కేశవాపురం, జగన్నాథపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో గురువారంను పురస్కరించుకొని అమ్మవారికి 108 సువర్ణ పుష్పములతో వైభవముగా సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ఫార్మర్‌లోని కాపర్ కాయిల్స్ చోరిపై పోలీస్ కేసు నమోదు

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)-** విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌లోని కాపర్ కాయిల్స్ దొంగిలించిన ఘటనపై జూలూరుపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. జూలూరు పాడు గ్రామ శివారు పోతురాజు జకరయ్య వ్యవసాయ పొలంలో 25 కేవీ విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసి కాపర్ కాయిల్స్ దొంగిలించారని, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లోని కాపర్ కాయిల్స్ దొంగిలించిన దొంగలను గుర్తించాలని మండల విద్యుత్ శాఖ ఏఈ సోమనపల్లి సతీష్ ఫిర్యాదు మేరకు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ దయానందం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# కెటిపిఎస్‌తో ఇబ్బంది పడుతున్న గిరిజన కుటుంబాలు

### వాహనాలను అడ్డుకున్న గ్రామస్తులు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** కోయగూడెం ఓపెన్ కాస్ట్‌లో బొగ్గు వెలికితీత పనులు ప్రారంభించినప్పుడు నుండి పెట్రాంచెలక స్టేజి కి సంబంధించిన గిరిజనుల కుటుంబాలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నట్లు గురువారం బాధితులు తెలిపారు. 2001లో కోయగూడెం ఓపెన్ కాస్ట్ ద్వారా బొగ్గు వెలికితీత పనులు ప్రారంభించి, నిత్యం ప్రాజెక్ట్ నుండి పెట్రాంచెలక స్టేజి మీదగా వందలాది బొగ్గు లారీలు టేకులపల్లి ద్వారా నవభారత్, కేటీపీఎస్, వివిధ ప్రాంతాలకు రవాణా చేస్తుంటారని, లారీల నుండి కిందపడిన బొగ్గుపెల్లలు నుండి కాలుష్యంతో దుమ్ము, ధూళి ఇండ్లపై వ్యాప్తి చెందుతుందని, దాని ద్వారా అనారోగ్య పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గత 23 ఏళ్లుగా పెట్రాంచెలక స్టేజి గ్రామం మీదుగా బొగ్గు తోలుకుంటూ, నయా పైసా కూడా గ్రామానికి అభివృద్ధి చేయలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.గురువారం బొగ్గు టిప్పర్లను, సింగరేణి అధికారుల వాహనాలను గ్రామస్తులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం తమ బతుకుల్లో దుమ్ము కొడుతూ తమ జీవితాలను సర్వనాశనం చేస్తు, సింగరేణి కోట్లాది రూపాయలు లాభాలు సంపాదిస్తుందన్నారు. విపరీతమైన దుమ్ముతో నిమిషం కూడా, ఇండ్లలో ఉండలేని పరిస్థితి నెలకొందని, గ్రామస్తులు ఆందోళనలతో సుమారు మూడు గంటలు పైగా ,బొగ్గు టిప్పర్లు అడ్డుకున్నారు. సింగరేణి సీనియర్ సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి గ్రామస్తులతో చర్చించారు. బోడు ఎస్ఐ పి. శ్రీకాంత్ అక్కడకు చేరుకుని వారికి నచ్చజెప్పి ఆందోళన విరమింపజేశారు.

# ప్రమాణ స్వీకారానికి భారీ ర్యాలీతో బయలుదేరిన చీకటి కార్తీక్

### అభినందనలు తెలిపి ఆశీస్సులు అందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా గెలిచిన చీకటి కార్తీక్ శుక్రవారం హైదరాబాద్ గాంధీభవన్ లో ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా పాల్వంచ కేశవాపురం పెద్దమ్మతల్లి గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులు అందుకుని దాదాపు 150 కార్లతో భారీ ర్యాలీగా బయలుదేరి వెళ్ళారు. ప్రమాణ స్వీకారోత్సవానికి భారీ ర్యాలీతో బయలుదేరిన చీకటి కార్తీక్ బృందానికి మంత్రి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల అమలకై సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పోరాటం

### ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణను సాదిద్దాం

### చలో హైదరాబాద్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)-** ఈ నెల 20న చలో హైదరాబాద్ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పిలుపునిచ్చింది.చలో హైదరాబాద్ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ ను మంగళవారం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు,ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామయ్య,న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్కే ఉమర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఉమర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడుస్తున్నా..రాష్ట్ర ప్రజలకు 6 గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలుకు నోచుకోలేదని,వృద్ధులు వితంతువులు,వికలాంగులు నాలుగు వేల రూపాయల ఫించన్ అందివ్వడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.అర్హులైన పేదవారికి రేషన్ కార్డు,రైతు భరోసా,రైతు బంధు, గృహలక్ష్మి, మహాలక్ష్మి పథకాలను ప్రవేశ పెట్టి పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదన్నారు.కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని,సమాన పనికి సమాన వేతనం ఇస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని గుర్తు చేసారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా పరిష్కరించలేదని, ప్రజా సమస్యలను కాంగ్రెస్ పూర్తిగా విస్మరించిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 20న చలో హైదరాబాద్ కార్యక్రమానికి రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందని, ఈ కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఉమర్ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జూలూరుపాడు మండల కార్యదర్శి వల్లోజు రమేష్, వెంకయ్య, వెంకటేశ్వర్లు, మాధవరావు, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో పలు ప్రాంతాలలో నీటి సమస్యకు పరిష్కారం



**కొత్తగూడెం మున్సిపాలిటీ, సూర్య (మేజర్ న్యూస్)-** కొత్తగూడెం పట్టణంలోని 4 వ వార్డ్ పరిధిలోని అంబేద్కర్ నగర్, కొత్తగూడెం, గంగహుస్సేన్ బస్తీ పలు ప్రాంతాల్లో ఉన్న నీటి సమస్య ను పరిష్కరించి కిన్నెరసాని (మిషన్ భగీరథ )నీళ్లు వచ్చే విధంగా మున్సిపల్ కమిషన్ శేషంజన్ స్వామి గురువారం చర్యలు చేపట్టారు. పట్టణ ప్రజలకు నీటి కొరత రాకుండా ప్రజలు వేసవిలో నీటి కోసం ఇబ్బంది పడకుండా నీటి సమస్యను తీరుస్తామన్నారు.

# మా భూములను కాపాడండి సారూ...

**-కాలుష్య నియంత్రణ మండలి అధికారుల కు ఫిర్యాదు**

**-ఐరన్ ఫ్యాక్టరీ వలన తీవ్రంగా నష్టపోతున్నామని వేడుకోలు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండల పరిధి లోని అప్పలనరసింహాపురం లో ఐరన్ ఫ్యాక్టరీ వలన వ్యవసాయ సాగుకు భూములు పనికి రాకుండా పోతున్నాయని రైతులు వాపోయారు.గ్రామానికి చెందిన బాధిత రైతులు గురువారం హైద్రాబాద్ లోని కాలుష్య నియంత్రణ మండలి అధికారులను కలిసి ఫ్యాక్టరీ పై ఫిర్యాదు చేశారు.ఫ్యాక్టరీ వలన రైతులు పడుతున్న బాధలను అధికారులకు వివరించారు.విచారించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని బాధిత రైతులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా రైతు ప్రతినిధులు మాట్లాడారు...ఫ్యాక్టరీ వలన పంటలు దెబ్బతింటున్నాయని వాపోయారు. పలుమార్లు ఫిర్యాదులు చేసిన -పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు వ్యవసాయం సాగు చేయకుండా భూములు వదిలేసే పరిస్థితులు నెలకొల్చుతున్నారని అన్నారు. తమకు న్యాయం చేయకపోతే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అధికారులు కలిసిన వారిలో బాధిత రైతులు అంజిబాబు, వెంకటనారాయణ, శ్రీనివాసరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి మండల జర్నలిస్టు కుమార్తె వివాహానికి హాజరైన ప్రముఖులు..

**-నూతన వధువరులను ఆశీర్వదించిన మంత్రి పొంగులేటి,ఎమ్మెల్యే,సీపీఎం నాయకులు..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 13) మండల మన తెలంగాణ జర్నలిస్టు కొత్తూరి శ్రీనివాసరావు కుమార్తె లావణ్య లహరి వివాహ వేడుక ఖమ్మంలో జరిగింది. ఈ వివాహ వేడుకకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్, సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు పీ.సోమయ్య, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. వధువరులకు మంత్రి పొంగులేటి నూతన వస్త్రాలను బహుకరించారు. ఈకార్యక్రమం లో సీపీఐ(ఎం) నాయకులు బండి పద్మ, మెరుగు సత్యానారాయణ, కొండబోయిన నాగేశ్వరరావు, మెరుగు రమణ, కొండ బోయిన ఉమావతి, కే నరేంద్ర, రేగళ్ల మంగయ్య, సొసైటీ డైరెక్టర్ కొత్తూరు రామారావు, కాటేపల్లి నవీన్, టీఎస్‌యుటిఎఫ్ నాయకులు వీరబాబు, సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు,మల్లెల నాగేశ్వరరావు, నర్సింగ్ శ్రీనివారావు, బానోత్ రాంమ్మూర్తి,నాగండ్ల జగన్, ఎండీ.యాకూబ్‌అలీ,బోల్ల రమేష్, గుగుగులోత్ మంగ్యా,తొగరు శ్రీను తదితరులు ఉన్నారు

## కారు బోల్తా పడి యువకుడు మృతి

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**





సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 13)ఖమ్మం నుంచి ఇల్లందు కు వెళ్తున్న కారుకు శాంతినగర్ - సీతారాంపురం మార్గవ ఎధ్యలో రోడ్డుపైకి కుక్కలు అడ్డువ చ్చాయి. కుక్కలను తప్పించే క్రమంలో కారు అదుపుతప్పి బోల్తా కొట్టి యువకుడు మృతి చెందిన ఘటన ఘటన గురువారం చోటుచేసుకుంది. ఇల్లందుకు చెందిన దేరంగుల సాయి (30) మరో ఇద్దరు కలిసి కారులో ఇల్లందు వస్తున్నారు. ఈ కారు అదుపు తప్పి రోడ్డు పక్కకు దూసుకవెళ్ళి బోల్తా పడిరది. ఈ ఘటనలో దేరంగుల సాయి తీవ్రగాయలు కాగా మరో ఇద్దరికి స్వల్ప గాయాలు అయ్యాయి. వారిని స్థానికులు ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి. చికిత్స నిర్వహిస్తున్న క్రమంలో సాయి మఅతి చెందాడు. మఅతుడు ఇల్లందు మండల బీఆర్‌ఎస్ నాయకులు దేరంగుల పోశం కుమారుడు. మృతునికి భార్య కావ్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. దీనికి సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి..

**-చర్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**చర్ల, సూర్య(మేజర్ న్యూస్)-**







ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ, ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకాన్ని పెంపొందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. గురువారం చర్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా కలెక్టర్ ఆసుపత్రిలో మందులు అందించే గది, రక్త పరీక్ష కేంద్రం, ఇన్ పేషెంట్ వార్డ్, గర్భిణీ స్త్రీల వార్డ్, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. ఇన్ పేషెంట్ వార్డ్ లో ఉన్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో చేపడుతున్న డయాలసిస్ సెంటర్ పనులను ఎంతవరకు వచ్చిందని ఆరా తీశారు. 5 డయాలసిస్ యూనిట్ల ఏర్పాటు పనులను పురోగతిని అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు మరియు సిబ్బంది 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజలకు మెరుగైన వైద్య సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో త్రీఫేస్ విద్యుత్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని టీ ఎస్ ఎం ఐ డి సి డిఈ ను ఆదేశించారు. కలెక్టర్ స్థానికులతో మాట్లాడారు వారు గిరిజనులు అధికంగా నివసించే ఈ ప్రాంతంలో డయాలసిస్ సేవలను ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సందర్భంగా స్థానికులు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో దంత వైద్యులు ఉన్నప్పటికీ మెరుగైన వైద్యం అందించడానికి తగిన పరికరాలు లేవని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. చుట్టుపక్కల గ్రామాల్లో సికి సెల్ ఎనిమియా మరియు తల సేమియా వ్యాధిగ్రస్తులు ఉన్నారని, వారు రక్తం మార్పిడి చేయించుకొనుటకు భద్రాచలం వెళ్లవలసి వస్తుందని, కావున రోగులకు ఇబ్బంది కలగకుండా బ్లడ్ బ్యాంకును ఏర్పాటు చేయవలసిందిగా కలెక్టర్ ను కోరారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి కావలసిన సామాగ్రి కి సంబంధించిన ప్రతిపాదనలు పంపవలసిందిగా అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందువలన ఎన్నికల అనంతరం ప్రతిపాదనలు పరిశీలించి ప్రభుత్వానికి నివేదికలు పంపుతామని తెలిపారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట డి సి హెచ్ ఓ డాక్టర్ రవిబాబు, ఆసుపత్రి సూపర్డెంట్ సాయి వర్ధన్, డాక్టర్లు కాంత్, జగన్, డయాలసిస్ ఆపరేషన్ మేనేజర్ భాస్కర్, టి ఎస్ ఎం ఐ టి సి ఇంజనీర్లు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి సమక్షంలో పలువురు కాంగ్రెస్‌లో చేరిక

**-మండలంలో పలు కుటుంబాలను పరామర్శా**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండలం లో విస్తృత పర్యటన చేశారు. రాజేశ్వరపురం గ్రామం లో పలు పార్టీలకు చెందిన నాయకులు గురువారం మంత్రి సమక్షంలో సోసైటీ చైర్మన్ తన్నీరు కృష్ణమూర్తి, దండా సత్యనారాయణ, చిట్యాల రమేష్ ఆధ్వర్యంలో పలువురు పార్టీలో చేరారు.వీరికి కండువా కప్పి మంత్రి సాదరంగా అహ్వానించారు. మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన టీ షాపు ను ప్రారంభించారు. నేలకొండ˘పల్లి,బైరవునిపల్లి లో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను పరామర్శి ంచారు.చెన్నారం లో సోసైటీ మాజీ చైర్మన్ చింతనిప్పు సైదులు కుమా రుడు వివాహాం ఇటీవల కాగా..నూతన వధువరులను ఆశ్వీరదించ ారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారావ ులు,శాఖమూరి రమేష్,వజ్జా రమ్య, నాయకులు నెల్లూరి భద్రయ్య. కొడాలి గోవిందరావు,బొడ్డు బొందయ్య,గూడవల్లి రాంబ్రహ్మం చెరువు స్వర్ణ, బచ్చలకూరి నాగరాజు,జెర్రిపోతుల అంజని,వడ్డే జగన్,గుండా రాంబ్రహ్మం బోయిన వేణు, బ్రహ్మం,మల్లయ్య సునీల్ విజయ్ బాబు,కడియాల నరేష్,సూరేపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని దివ్యాంగ విద్యార్థులకు వీల్ చైర్స్ అందచేత ..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**





సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 13)మండలములోని వివిధపాఠశాలలలో విద్యానభ్యసిస్తున్న దివ్యాంగ విద్యార్థులకు చేతన ఫౌండషన్ ఆధ్వర్యంలో ఖమ్మం లో వీల్ చైర్స్ అందచేశారు. మండల ములోని గాంధీ నగర్,గేట్ కారేపల్లి, మాదారం, కోమట్లగూడెం ,సంద్రలగూడెం గ్రామాలకు చెందిన షేక్ జైన,కొర్ర అమ్ముయాదళ్లపల్లి సాన్వి, జగటి స్రవంతి,మూతి ప్రవలికలకు శుక్రవారం ఖమ్మంలో జరిగిన కార్యక్రమములో చేతన ఫౌండేషన్ ఫౌండర్ రవి వెనిగల్ల చేతుల మీదుగా అందచేశారు.ఈ కార్యక్రమములో టాస్క్ ఫోర్స్ ఎస్ ఐ పుష్పాల రామారావు కారేపల్లి మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది వెంకట లక్ష్మి, చేతన ఫౌండేషన్ సభ్యులు నవీన్,రషీద్, ముత్తినేని సురేష్ పాల్గొన్నారు.

## వ్యక్తిపై దాడి చేసిన ఘటనలో కేసు నమోదు

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)**

వ్యక్తిపై దాడి చేసి చేయి విరగ గొట్టిన భూక్య నాగేశ్వరరావు అనే వ్యక్తిపై జూలూరుపాడు పోలీసులు కేసు నమోదు చేశారు.పోలీస్ స్టేషన్ ఎఎస్సై కోటేశ్వరావు వివరాలను వెల్లడించారు.మండలంలోని తవిసిగుట్ట తండా గ్రామానికి చెందిన బోడా కృష్ణ అనే వ్యక్తి అతని తమ్ముడు నరసింహారావు ఇంట్లో భోజనం చేస్తుండగా,భూక్య నాగేశ్వరరావు అక్కడకు వచ్చి సెల్ ఫోన్ తొ వీడియో చిత్రీకరిస్తూ ఉండగా ,అనవసరంగా ఎందుకు వీడియోలు తీస్తున్నావని ప్రశ్నించగా..అందుకు నాగేశ్వరావు నేను ఇలానే చేస్తాను,ఏం చేసుకుంటావో చేసుకో అంటూ వీడియోలు తీస్తుండగా..నాగేశ్వరరావును కృష్ణ పక్కకు నెట్టి వేయడంతో..నన్నే నెట్టివేస్తావా అంటూ నాగేశ్వరరావు బోడా కృష్ణను అసభ్య పదజాలంతో తిడుతూ కాలితో మూతి పై బలంగా తన్నగా ముందు భాగంలో పన్నుకు బలమైన గాయమైనదని,ఎడమ చేతిపై బలంగా కొట్టగా చెయ్యి విరిగిందని,ఎప్పటికైనా చంపుతానంటూ బెదిరించి భయభ్రాంతులకు గురి చేసాడని,భూక్యా నాగేశ్వరరావు పై చట్టరీత్య చర్య తీసుకోవాలని గాయపడిన బోడ కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసామని ఎఎస్సై కోటేశ్వరరావు తెలిపారు.

